


PRAJA PRASHNA
# ప్రజాప్రశ్న
RNI : TELTEL/2021/80267 తెలుగు దినపత్రిక
సంపుటి : 05 సంచిక : 137 పేజీలు : 8
ఆదివారం 26-10-2025 వెల : 5/-
హైదరాబాద్ | ప్రజల పక్షాన ప్రశ్నించే పత్రిక | HYDERABAD




## అమరవీరుల కుటుంబాలకు కవిత క్షమాపణ



**-జనం బాట కార్యక్రమాన్ని ప్రారంభించిన ఎమ్మెల్సీ**
**-గన్ పార్క్ లోని అమరవీరుల స్థూపం వద్ద నివాళులు**
**-అమరవీరుల కుటుంబాలకు తలా రూ. కోటి ఇవ్వాలని డిమాండ్**

హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) అమరవీరుల కుటుంబాలకు బీఆర్ఎస్ 10 ఏళ్ల పాలనలో న్యాయం చేయలేని కారణంగా వారికి తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత క్షమాపణ చెప్పారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో అమరవీరుల కోసం తాను మరింత పోరాటం చేయాల్సి ఉండే అన్నారు. అమరవీరుల కుటుంబాలకు రాష్ట్ర ప్రభుత్వం కోటి రూపాయలు ఇవ్వాలని ఆమె డిమాండ్ చేశారు.

**బీఆర్ఎస్ హయాంలో అమరవీరులకు న్యాయం చేయలేకపోయాం..**

తెలంగాణ జాగృతి జనం బాటలో భాగంగా అసెంబ్లీ ఎదురుగా ఉన్న గన్‌పార్క్‌లోని అమరవీరుల స్థూపానికి మాజీ ఎమ్మెల్సీ కవిత నివాళులు అర్పించారు. అమరుల ఆశయ సాధనలో ఎంత వరకు ముందుకొచ్చామని

## కర్నూలు బస్సు ప్రమాదంలో వీడిన మిస్టరీ



**-బైక్‌ను బస్సు ఢీకొట్టలేదని తేలిన వైనం**

అమరావతి (ప్రశ్న న్యూస్) కర్నూలు జిల్లాలోని చిన్నటేకూరు వద్ద జరిగిన ఘోర బస్సు ప్రమాదం వెనుక ఉన్న మిస్టరీ వీడింది. తొలుత ప్రైవేట్ ట్రావెల్స్ బస్సు, బైక్‌ను నేరుగా ఢీకొట్టడం వల్లే మంటలు చెలరేగాయని భావించగా, పోలీసుల దర్యాప్తులో అది తప్పని తేలింది. బైక్‌పై వెనుక కూర్చుని ప్రయాణిస్తూ స్వల్ప గాయాలతో బయటపడిన ఎర్రిస్వామిని పోలీసులు ప్రశ్నించడంతో అసలు వాస్తవాలు వెలుగులోకి వచ్చాయి. పోలీసులు వెల్లడించిన వివరాల ప్రకారం.. శివశంకర్, అతని స్నేహితుడు ఎర్రిస్వామి ఇద్దరూ బైక్‌పై లక్ష్మీపురం నుంచి రాత్రి 2 గంటలకు బయలుదేరారు. ఎర్రిస్వామిని


మిగతా 2లో

### జూబ్లిహిల్స్ ఉపఎన్నిక..

# రేవంత్ పాలనకు పరీక్ష

**-గెలిస్తే పార్టీ క్రెడిట్ మొత్తం హైకమాండ్ సొంతం**
**-ఓడిపోతే బాధ్యత మాత్రం రేవంత్‌పైనేనా.?**

హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) జూబ్లిహిల్స్ ఉప ఎన్నికల నేపథ్యంలో రాష్ట్ర రాజకీయాలు మళ్లీ వేడెక్కాయి. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి రెండేళ్లు కావస్తోంది. ఎన్నికల సమయంలో ఇచ్చిన అనేక హామీలు పెండింగ్‌లోనే ఉన్నాయి. ఇక హైదరాబాద్‌లో 2023 అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పెద్దగా ప్రభావం చూపలేదు. ఇక ఆక్రమణల తొలగింపునకు రేవంత్‌రెడ్డి ఏర్పాటు చేసిన హైడ్రా విశ్వనగరంలో వివాదాస్పదమైంది. ఇలాంటి పరిస్థితుల్లో వచ్చిన జూబ్లిహిల్స్ ఉప ఎన్నికలు సీఎం రేవంత్‌రెడ్డికి ఒక అగ్ని పరీక్షలా మారాయి. అధికారంలో ఉన్నప్పటికీ, ఆయనకు పార్టీ స్వేచ్ఛ తక్కువగా ఉన్న ఈ పరిస్థితుల్లో విజయం సాధించడం అంత ఈజీ కాదు. ఫలితం ఏదైనా, దాని రాజకీయ ప్రభావం నేరుగా రేవంత్‌పైనే పడుతుందని విశ్లేషకులు, పార్టీ వర్గాలు అభిప్రాయపడుతున్నాయి. గెలిస్తే పార్టీ క్రెడిట్ మొత్తం హైకమాండ్ సొంతం అవుతుంది. ఓడిపోతే బాధ్యత మాత్రం రేవంత్‌పైనే వేస్తారనేది స్పష్టంగా కనిపిస్తోంది.



**హైకమాండ్ వ్యూహం**

రేవంత్ రెడ్డి చురుకుదనమే తెలంగాణ కాంగ్రెస్ అధికారంలోకి రావడానికి

మిగతా 2లో



## ప్రతి చొరబాటుదారుడిని గుర్తిస్తాం

**-దేశం నుంచి పంపిస్తామన్న అమిత్ షా**

పాట్నా (ప్రశ్న న్యూస్)బిహార్‌లో ఉన్న ప్రతి ఒక్క చొరబాటుదారుడిని గుర్తించి, వారి స్వస్థలాలకు తిరిగి పంపిస్తామని కేంద్ర హోంమంత్రి అమిత్ షా తెలిపారు. చొరబాటుదారులను ఓటరు జాబితా నుంచి తొలగించేందుకు ప్రయత్నిస్తుంటే వారిని రక్షించేందుకు రాహుల్ గాంధీ యాత్ర చేపట్టారని విమర్శించారు. బిహార్‌లోని ఖగారియాలో ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న అమిత్ షా ఆర్జేడీ, కాంగ్రెస్‌పై విరుచుకుపడ్డారు. ప్రధాని మోదీ, సీఎం నీతీశ్ కుమార్‌లు బిహార్ అభివృద్ధికై పనిచేస్తుంటే, లాలూ తన కుటుంబం బాగు కోసం అధికారంలోకి రావడానికి ప్రయత్నిస్తున్నారని అమిత్ షా విమర్శించారు. ఎన్డీఏ హయాంలో బిహార్‌లో నేరాలు తగ్గాయని చెప్పారు.

**హోరాహోరీగా ప్రచారం**

బిహార్లో ఎన్నికల ప్రచారం హోరాహోరీగా కొనసాగుతోంది. అసెంబ్లీ ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా అధికార, విపక్ష పార్టీలు పావులు కదుపుతూ ముందుకు సాగుతున్నాయి. సభలు, సమావేశాల్లో నాయకులంతా బిజీ బిజీగా ఉన్నారు. ఈ క్రమంలో ఓ సభలో పాల్గొన్న కేంద్ర హోంమంత్రి అమిత్ షా విపక్షాలపై విరుచుకుపడ్డారు. విపక్ష ఇండియా కూటమి ప్రత్యేక సమగ్ర సవరణ(ఎస్ఐఆర్)ను వ్యతిరేకించిందంటూ తీవ్ర స్థాయిలో మండిపడ్డారు.

**మోదీ హయాంలో నేరాలు తగ్గాయ్**

"బిహార్లో 2005 నుంచి 2025 వరకు నేరాలు గణనీయంగా తగ్గాయి. గత 10 సంవత్సరాల్లో మారణహోమం

మిగతా 2లో



2లో

## హైదరాబాద్‌లో కాల్పుల కలకలం

సెల్ ఫోన్ దొంగలపై కాల్పులు జరిపిన డీసీపీ చైతన్య

## 'మొంథా' తుపాను పట్ల అప్రమత్తంగా ఉండండి




- సీఎం చంద్రబాబు టెలీకాన్ఫరెన్స్
-'మొంథా' తుపాను ముప్పుతో ఏపీకి రెడ్ అలెర్ట్ జారీ
-అధికారులతో సీఎం చంద్రబాబు అత్యవసర టెలీకాన్ఫరెన్స్
-గంటకు 110 కి.మీ వేగంతో పెనుగాలులు వీచే అవకాశం
-ప్రాణ, ఆస్తి నష్టం జరగకుండా చర్యలు చేపట్టాలని ఆదేశం

2




2

## మునిసిపాలిటీలకు భారీగా నిధుల విడుదల

తక్షణమే పనులు ప్రారంభించాలని రేవంత్ ఆదేశం

## కరూర్ బాధిత కుటుంబాలతో విజయ్ భేటీ

-రిసార్ట్‌లో 50 గదులు బుక్.?



2లో

## అంబేద్కర్ విగ్రహం దగ్గర తేల్చుకుందాం

-హరీశ్‌కు అడ్లూరి సవాల్



2లో

## హైదరాబాదులో రూ.4.9 కోట్ల బ్యాంకు ఫ్రాడ్ కేసు



2లో

## మా లొంగుబాటు ద్రోహం కాదు, బస్వరాజ్ తీసుకున్న నిర్ణయమే

మావోయిస్టు పార్టీ ఆరోపణలను ఖండించిన ఆశన్న



2

PRAJA PRASHNA
ప్రజాప్రశ్న
RNI : TELTEL/2021/80267 తెలుగు దినపత్రిక
ఆదివారం 26 అక్టోబర్2025

# జూబ్లిహిల్స్ ఉపఎన్నిక.. రేవంత్ పాలనకు పరీక్ష

ప్రధాన కారణం. అయినప్పటికీ, ఆయన వేగం అధికమైతే మరొక మైనస్ అవుతారన్న భయంతో హైకమాండ్ నిరంతరం నియంత్రణ విధానం అనుసరిస్తోంది. కేబినెట్‌లో రేవంత్ సిఫారసులను పట్టించుకోవడం లేదు. కీలక నిర్ణయాలలో ఇతర నేతలకు ప్రాధాన్యత ఇచ్చి సమతుల్యం సాధించాలని చూస్తున్నారు. హైకమాండ్ మద్దతు ఉన్న నేతలు సీఎం అధికార పరిధిలోకి రాకుండా వ్యూహాత్మకంగా వ్యవహరిస్తున్నారు. దీంతో రేవంత్ ప్రభుత్వంలో స్పష్టమైన విభజన వాతావరణం ఏర్పడిందని పరిశీలకుల అభిప్రాయం.

**సమన్వయం తక్కువ.. వివాదాలు ఎక్కువ**

నవీన్ యాదవ్ అభ్యర్థిగా ఉన్న జూబ్లిహిల్స్ ఉపఎన్నికలో ప్రచారానికి మించిన అంతర్గత విభేదాలే ఎక్కువగా కనిపిస్తున్నాయి. ప్రాంతీయ స్థాయిలో ఆయనకు మద్దతు ఉన్నప్పటికీ, రాష్ట్ర నేతలు పరస్పర విభేదాలతో ప్రచారాన్ని గందరగోళంగా మార్చారు. ఒకరిని మరొకరు దెబ్బతీయడమే లక్ష్యంగా కొందరు వ్యవహరిస్తున్నట్లు కార్యకర్తలు గుసగుసలాడుతున్నారు. ఇలాంటి పరిస్థితుల్లో ముఖ్యమంత్రి నేరుగా ప్రచారంలోకి దిగుతారా అన్నది ఇంకా అనిశ్చితమే.

**విజయమా.? ఓటమా.?**

రేవంత్ స్వయంగా ప్రచారంలోకి దిగుతారని హైకమాండ్ సంకేతాలు ఇస్తోంది. దీంతో గెలిస్తే రేవంత్‌కు అధిష్టానం వద్ద మరింత గుర్తింపు లభిస్తుంది. పట్టు దొరుకుతుంది. ఓడితే మాత్రం ఆయనపై విమర్శలు తప్పవు. సొంత పార్టీలోని వ్యతిరేకులు, మంత్రి పదవి ఆవించి భంగపడిన కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి వంటి నాయకులతో ఇబ్బందులు తప్పవు. అంటే ఈ ఉపఎన్నిక రేవంత్‌కు చావో రేవో అన్న పరిస్థితిని సృష్టించింది. నాయకత్వపరంగా ఆయన స్థానాన్ని బలపరచడం కాకుండా, మరింత అప్రమత్తతతో వ్యవహరించే పరిస్థితి నెలకొంది. రేవంత్ ఈ ఉపఎన్నికను తన ప్రతిష్ఠాత్మక పోరుగా మార్చుకోవడం తప్ప మరో మార్గం లేదు. గెలుపు ఆయన రాష్ట్రస్థాయి ఆధిపత్యాన్ని నిలబెట్టగలిగే మార్గం అవుతుంది.

కానీ అంతర్గత శక్తులు, హైకమాండ్ గణాంకాల పాలిటిక్స్ ఆయన భవిష్యత్ కూడదారిని నిర్ణయించవచ్చు. ఈ పోరాటం రేవంత్ రెడ్డి రాజకీయ బలహీనతా లేక బలమా తేల్చేదిగా నిలుస్తుంది.

# ప్రతి చొరబాటుదారుడిని గుర్తిస్తాం

జరగలేదు. 11 సంవత్సరాల్లో ప్రధానమంత్రి మోదీ భారతదేశంలో గణనీయమైన మార్పును తీసుకువచ్చారు. అయోధ్యలో రామ్ లల్లా ఆలయానికి పునాది రాయి వేసి ప్రాణ ప్రతిష్ఠ చేశారు. రాహుల్, మమత, లాలూ అంతా రాముడి ఆలయాన్ని వ్యతిరేకించారు. కాగా మా మోదీ హయాంలోనే బిహార్ వారసత్వాన్ని చాటే నలంద విశ్వవిద్యాలయాన్ని పునర్నిర్మించాం" అని అమిత్ షా అన్నారు.

**బిహార్ నిర్మాణానికి ప్రత్యేక చర్యలు తీసుకుంటాం**

మరోవైపు ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసేందుకే తాము ఎన్నికల్లో పోటీ చేయడం లేదని, బిహార్ అభివృద్ధికి తగిన చర్యలు తీసుకుంటామని ఆర్జేడీ నేత తేజస్వీ యాదవ్ అన్నారు. మహాగఠ్బంధన్ అధికారంలోకి వస్తే ప్రతి కుటుంబానికి ప్రభుత్వ ఉద్యోగం కల్పించేందుకు 20 రోజుల్లోపు చట్టం తీసుకొస్తామని తెలిపారు. అలాగే 20 నెలల్లో నియామకాలు పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. ఖగడియాలోని గోగ్రీలో నిర్వహించిన ప్రచార సభలో తేజస్వీ ఈ మేరకు హామీ ఇచ్చారు. బిహార్‌ను నంబర్ వన్‌గా మార్చేందుకు పెట్టుబడులు తీసుకురావడం, విద్యను ప్రోత్సహించడం, వైద్య సౌకర్యాలను మెరుగుపర్చడం అవసరమని ఆయన పేర్కొన్నారు.

# మొంథా' తుపాను పట్ల అప్రమత్తంగా ఉండండి

- సీఎం చంద్రబాబు టెలీకాన్ఫరెన్స్
-'మొంథా' తుపాను ముప్పుతో ఏపీకి రెడ్ అలెర్ట్ జారీ
-అధికారులతో సీఎం చంద్రబాబు అత్యవసర టెలీకాన్ఫరెన్స్
-గంటకు 110 కి.మీ వేగంతో పెనుగాలులు వీచే అవకాశం
-ప్రాణ, ఆస్తి నష్టం జరగకుండా చర్యలు చేపట్టాలని ఆదేశం

అమరావతి (ప్రశ్న న్యూస్) ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంపై 'మొంథా' తుపాను విరుచుకుపడనుందన్న వాతావరణ శాఖ హెచ్చరికల నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిస్థాయిలో అప్రమత్తమైంది. యూఏఈ పర్యటన నుంచి తిరిగి వచ్చిన ముఖ్యమంత్రి చంద్రబాబు శనివారం అన్ని జిల్లాల కలెక్టర్లు, ఎస్పీలు, ఇతర ఉన్నతాధికారులతో టెలీకాన్ఫరెన్స్ నిర్వహించి, తుపాను ఎదుర్కొనేందుకు అధికార యంత్రాంగాన్ని సన్నద్ధం చేశారు. ఎక్కడా ఎటువంటి ప్రాణ, ఆస్తి నష్టం జరగకుండా చూడటమే ప్రభుత్వ ప్రథమ కర్తవ్యమని ఆయన స్పష్టం చేశారు. వాతావరణ శాఖ జారీ చేసిన రెడ్ అలెర్ట్‌ను ప్రస్తావిస్తూ, ఈ నెల 26, 27, 28, 29 తేదీల్లో తుపాను ప్రభావం రాష్ట్రంపై తీవ్రంగా ఉంటుందని సీఎం తెలిపారు. ముఖ్యంగా ఈ నెల 28వ తేదీ సాయంత్రం కాకినాడ సమీపంలో 'మొంథా' తీవ్ర తుపానుగా తీరం దాటుతుందని, ఆ సమయంలో గంటకు 90 నుంచి 110 కిలోమీటర్ల వేగంతో పెనుగాలులు వీస్తాయని అంచనా వేస్తున్నట్లు వివరించారు. దీని ప్రభావం శ్రీకాకుళం నుంచి తిరుపతి వరకు ఉంటుందని, 80 నుంచి 100 మిల్లీమీటర్ల మేర భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున, ఇప్పటి నుంచే సమగ్ర సన్నాహక చర్యలు చేపట్టాలని ఆదేశించారు.

"ఈ విపత్తు సమయంలో ప్రజల ప్రాణాలను కాపాడటం కంటే ముఖ్యమైనది ఏదీ లేదు. ప్రతి జిల్లా కలెక్టర్ ప్రత్యేక కార్యాచరణ ప్రణాళికతో సిద్ధంగా ఉండాలి. తక్షణమే సహాయక చర్యలు చేపట్టేందుకు అవసరమైన వనరులను సమకూర్చుకోవాలి" అని చంద్రబాబు నిర్దేశించారు. తీరప్రాంత ప్రజలకు తుఫాన్ తీవ్రతపై అవగాహన కల్పించి, వారిని సురక్షిత ప్రాంతాలకు, పునరావాస కేంద్రాలకు తరలించే ప్రక్రియను వెంటనే ప్రారంభించాలని సూచించారు. పరిస్థితులను బట్టి విద్యా సంస్థలకు సెలవులు ప్రకటించే అధికారాన్ని కలెక్టర్లకే అప్పగించారు. అన్ని ప్రధాన, మధ్య తరహా జలాశయాల్లో నీటిమట్టాలను నిరంతరం పర్యవేక్షించాలని, నీటి విడుదలను శాస్త్రీయ పద్ధతిలో చేపట్టాలని ఇరిగేషన్ అధికారులకు స్పష్టం చేశారు. ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్ బృందాలను ముందుగానే ప్రభావిత ప్రాంతాలకు తరలించి, సహాయక చర్యలకు సిద్ధంగా ఉంచాలన్నారు. కాకినాడలో 'హాస్పిటల్ ఆన్ వీల్స్' సేవలను అందుబాటులో ఉంచాలని ప్రత్యేకంగా సూచించారు.

ఆర్ అండ్ బీ, విద్యుత్, నీటిపారుదల, మున్సిపల్, పంచాయతీరాజ్ శాఖలు సమన్వయంతో పనిచేయాలన్నారు. తాగునీరు, విద్యుత్ సరఫరా, మొబైల్ టవర్స్, నిత్యావసరాల పంపిణీ వంటి అత్యవసర సేవలకు అంతరాయం కలగకుండా చూడాలని ఆదేశించారు. తుపాను ప్రభావిత జిల్లాలకు ప్రత్యేకంగా ఇన్‌ఛార్జి అధికారులను నియమించి, క్షేత్రస్థాయిలో నష్ట నివారణ చర్యలను పర్యవేక్షించాలని ఆదేశించారు.

# అమరవీరుల కుటుంబాలకు కవిత క్షమాపణ

ఆలోచించుకోవాలి. తెలంగాణ రాష్ట్రం రావడానికి పేగులు తెగేదాక ఉద్యమకారులు ఎంత పోరాడారో గుర్తుచేసుకోవాలి. అమరుల ఆశయ సాధన కోసం మనమంతా పోరాడదాం. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం 1200 మంది ప్రాణాలర్పించి అమరులయ్యారు. అమరవీరుల కుటుంబాలకు ఇవ్వాల్సినంత గౌరవం ఇవ్వలేకపోయాం. ప్రతి అమరవీరుల కుటుంబాలకు రూ.10 లక్షల రూపాయలు, ఓ ఉద్యోగం ఇస్తామని హామీ ఇచ్చాం. కానీ 1200 మంది అమరులు అని పలు సందర్భాలలో చెప్పిన మనమే కేవలం 580 మందికి మాత్రమే రూ.10 లక్షలు, ఉద్యోగం ఇచ్చాం. మిగతా అమరవీరులకు న్యాయం చేయలేకపోయాం.

**అమరవీరుల కుటుంబాలకు క్షమాపణ**

కొందరు అమరవీరుల కుటుంబాలకు, ఉద్యమకారులకు కొన్ని పోస్టులు వచ్చాయి. కొందరికి ఎన్నికల్లో పోటీకి అవకాశం లభించింది. నేటికి తమకు న్యాయం జరగలేదని అమరవీరుల కుటుంబాలతో పాటు ఉద్యమకారులు ప్రతి మండలంలో పోరాటం చేస్తున్నారు. 10 సంవత్సరాలు బీఆర్ఎస్ లో తాను మంత్రిగా లేకపోయినా ఎంపీగా, ఎమ్మెల్సీగా కొనసాగాను. మిగతా అమరవీరులకు ఆర్థికసాయం చేయాలని అంతర్గత వేదికల్లో పలుమార్లు ప్రస్తావించా. వారికి న్యాయం చేయలేనందుకు చేతులెత్తి క్షమాపణ కోరుతున్నాను. మీకోసం గట్టిగా అడిగా. కానీ సాధించుకునేంత వరకు పోరాటం చేయలేకపోయా. రాష్ట్రం బాగుండాలని ఉద్యమం చేశాం.

**అమరవీరుల కుటుంబాలకు రూ.1 కోటి ఇవ్వాలని డిమాండ్**

మీకు న్యాయం చేస్తామని అమరవీరుల స్థూపం వద్ద ప్రమాణం చేస్తున్న. ప్రతి అమరవీరుడి కుటుంబానికి రూ.1 కోటి ఇవ్వాలని డిమాండ్ చేస్తున్న. ఈ ప్రభుత్వం పరిహారం ఇవ్వాలి. లేకపోతే కొత్త ప్రభుత్వం వచ్చాకైనా వారికి న్యాయం జరిగేలా చేస్తా. అమరవీరులు, ఉద్యమకారుల జాబితాను మనమే ప్రజా దర్బార్ పెట్టుకుని జిల్లాలవారీగా పోరాటం చేస్తాం. 33 జిల్లాలు 119 నియోజకవర్గాల వారిగా ఉద్యమకారులకు పిలుపునిస్తున్న. కాంగ్రెస్ పార్టీ ఉద్యమకారులకు 200 గజాల జాగా ఇస్తామని చెప్పింది. దాని అమలు కోసం కలిసి పోరాటం చేద్దాం. కాంగ్రెస్ ప్రభుత్వం నిద్రపోకుండా పోరాటం చేద్దామని' కవిత పిలుపునిచ్చారు. అనంతరం తెలంగాణ జాగృతి జనంబాట యాత్రలో భాగంగా నిజామాబాద్ పర్యటనకు కవిత బయలు దేరి వెళ్లారు.

**అన్ని సామాజికవర్గాలకు అవకాశాలు**

యువత, మహిళలు, బీసీలు, మైనారిటీలు, హరిజనులు, గిరిజనులు అన్ని వర్గాలు బాగుండాలని తెలంగాణ రాష్ట్రాన్ని తెచ్చుకున్నాం. కానీ అది జరగలేదని తెలంగాణలో వినిపిస్తుంది. సామాజిక తెలంగాణ కోసం పోరాటం చేస్తాం. బీసీలకు రిజర్వేషన్ల కోసం పోరాటం చేసి సాధిస్తాం. ఎస్సీలు, మైనారిటీల కోసం తెలంగాణ జాగృతి పోరాటం చేస్తుంది. ఆర్యవైశ్యులు రాజకీయాల్లో కనిపిస్తలేరు. వారితో పాటు అగ్రవర్ణాల పేదలకు రాజకీయ, సామాజిక అవకాశాలు కల్పించినప్పుడే రంగురంగుల బతుకమ్మలా రాష్ట్రం ఉంటుంది. తెలంగాణలో మేధావులను కలిసి పరిస్థితి తెలుసుకుని ముందుకు వెళ్తాం.కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రాన్ని ఆగం చేస్తుంది. తెలంగాణ తల్లి చేతిలో ఉన్న బతుకమ్మను సైతం రాష్ట్ర ప్రభుత్వం తొలగించింది. తెలంగాణ పండుగల్ని గౌరవించుకునేలా, అన్ని ప్రాంతాలను అభివృద్ధి చేసుకునేలా పోరాటం చేద్దాం. స్థానికేతరులకు ఉద్యోగాలు రాకుండా చూసేలా ప్రెసిడెన్షియల్ ఆర్డర్స్ సైతం తెచ్చుకున్నాం. కానీ నేడు హర్యానా వాళ్లకు సైతం ఉద్యోగాలు వస్తున్నాయి. నీళ్లు కొన్ని ప్రాంతాలకే వచ్చాయి. ఆత్మగౌరవంతో కూడిన అభివృద్ధి జరగాలని, అమరవీరుల కుటుంబాలు, ఉద్యమకారులకు న్యాయం జరగాలి. వారికి న్యాయం జరగనందుకు తెలంగాణ జాగృతి తరఫున క్షమాపణ చెబుతున్నాను. తెలంగాణ ఉద్యమకారుల ఫోరం నుంచి అనిల్ కుమార్, అంజిరెడ్డి సహా పలువురు తెలంగాణ జాగృతితో కలిసి పనిచేస్తామని ముందుకు రావడం సంతోషం' అన్నారు.

# మా లొంగుబాటు ద్రోహం కాదు, బస్వరాజ్ తీసుకున్న నిర్ణయమే

హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) తమ లొంగుబాటుపై మావోయిస్టు పార్టీ చేస్తున్న ఆరోపణలపై మాజీ మావోయిస్టు కేంద్ర కమిటీ సభ్యుడు ఆశన్న (రూపేశ్) సంచలన వ్యాఖ్యలు చేశారు. తాము కోవర్టులుగా పనిచేసి పార్టీకి ద్రోహం చేశామన్న ఆరోపణలను తీవ్రంగా ఖండించారు. సాయుధ పోరాటాన్ని విరమించాలనే నిర్ణయం మావోయిస్టు పార్టీ ప్రధాన కార్యదర్శి నంబళ్ల కేశవరావు (బస్వరాజ్) బతికుండగానే ఆయన నాయకత్వంలో తీసుకున్నదేనని స్పష్టం చేశారు. ఈ మేరకు లొంగిపోయిన ఇతర మావోయిస్టులతో కలిసి ఆయన ఓ వీడియోను విడుదల చేశారు. "మావోయిస్టు పార్టీ నుంచి ఎవరు బయటకు వచ్చినా ద్రోహులు అనడం పరిపాటి. అందుకే మొదట స్పందించవద్దని అనుకున్నాం. కానీ, పార్టీకి జరిగిన నష్టానికి మేమే కారణమని, కోవర్టులుగా పనిచేశామని ఆరోపించడంతో సమాధానం చెప్పాలని ఈ వీడియో చేస్తున్నాం" అని ఆశన్న తెలిపారు. అడవి మార్గాన్ని వీడే క్రమంలో సాయుధ పోరాట విరమణ, శాంతి చర్చలు అనే రెండు అంశాలపై చర్చ జరిగిందని, చివరికి సాయుధ పోరాట విరమణకే మొగ్గు చూపినట్లు వివరించారు. ఈ చర్చలన్నీ ఏప్రిల్-మే నెలల్లో బస్వరాజ్ నాయకత్వంలోనే జరిగాయని, ఇప్పుడు ఆయన చనిపోయారు కాబట్టి తిరిగి వచ్చి చెప్పలేరనే ధైర్యంతో కొందరు తప్పుడు ప్రచారం చేస్తున్నారని ఆశన్న విమర్శించారు.

సాయుధ పోరాట విరమణ విషయంలో బస్వరాజ్ రాసిన చివరి లేఖను పార్టీలోని కొందరు కీలక నేతలు దాచిపెట్టారని ఆశన్న సంచలన ఆరోపణలు చేశారు. "మే 18న బస్వరాజ్ తన చివరి లేఖ పంపిన తర్వాతే ఎన్‌కౌంటర్‌లో మరణించారు. ఆ తర్వాత నేను కొందరు కేంద్ర కమిటీ సభ్యులను కలిసి ఆ లేఖను చూపించాను. మనం ఎలాంటి తప్పు నిర్ణయం తీసుకోలేదని, పార్టీని కాపాడుకునేందుకే ఈ నిర్ణయం తీసుకున్నామని బస్వరాజ్ ఆ లేఖలో స్పష్టంగా రాశారు. అయితే మే 13న ఆయన కేంద్ర కమిటీ సభ్యులందరికీ రాసిన లేఖను మాత్రం ఒకరిద్దరు చదివి, మిగతావారికి ఇవ్వకుండా దాచిపెట్టారు. ఆ లేఖ బయటకు వస్తే వాస్తవాలు తెలుస్తాయనే భయంతోనే ఇలా చేస్తున్నారు" అని ఆశన్న ఆరోపించారు. ఈ విషయంలో పౌరహక్కుల సంఘాల నేతలు, ప్రజాస్వామ్యవాదులు తమ పరిధి దాటి మాట్లాడుతున్నారని ఆశన్న మండిపడ్డారు. "హైదరాబాద్‌లో కూర్చుని ఆయుధాలే ముఖ్యమంటున్నారు. మా శవాలు వస్తే ఎర్రజెండాలు పట్టుకుని ఊరేగింపులు చేద్దామనుకుంటున్నారా? దారులన్నీ మూసుకుపోయినప్పుడు ఏ లక్ష్యం కోసం ప్రాణత్యాగం చేయాలి?" అని ఆయన ప్రశ్నించారు. పౌరహక్కుల సంఘాల నేతలు రెండు వైపులా వాదనలు వినకుండా ఏకపక్షంగా ఎలా నిర్ధారణకు వస్తారని నిలదీశారు. తాము అందుబాటులోనే ఉన్నామని, వాస్తవాలు తెలుసుకోవాలంటే తమను సంప్రదించవచ్చని సూచించారు.

తమలో ఇంకా విప్లవతత్వం ఉందని, ఎలాంటి స్వార్థ ప్రయోజనాల కోసం తాము లొంగిపోలేదని ఆశన్న స్పష్టం చేశారు. క్షేత్రస్థాయి పరిస్థితులకు అనుగుణంగానే ఈ నిర్ణయం తీసుకున్నామని, ప్రజల మధ్య ఉండి ప్రజా పోరాటాల్లో పాల్గొంటామని తెలిపారు. త్వరలోనే అందరి సలహాలు తీసుకుని తమ భవిష్యత్ కార్యాచరణను ప్రకటిస్తామని ఆయన వెల్లడించారు.

# కరూర్ బాధిత కుటుంబాలతో విజయ్ భేటీ

## రిసార్ట్‌లో 50 గదులు బుక్.?

చెన్నై (ప్రశ్న న్యూస్)ప్రముఖ నటుడు, తమిళగ వెట్రి కజగం పార్టీ అధ్యక్షుడు విజయ్ కరూర్‌లో నిర్వహించిన ప్రచార ర్యాలీలో తొక్కిసలాట జరిగిన విషయం అందరికీ తెలిసిందే . ఈ ఘటనలో మొత్తంగా 41 మంది ప్రజలు ప్రాణాలు కోల్పోయారు. అయితే ఘటన జరిగిన నెల రోజులు కావొస్తుండగా విజయ్ బాధిత కుటుంబాలను కలిసేందుకు ఎంతగానో ప్రయత్నిస్తున్నారు. కానీ కేసులు, అనుమతి నిరాకరణ వల్ల జాప్యం జరుగుతూ వచ్చింది. ఈ క్రమంలోనే మృతుల కుటుంబాలను ఆదుకోవడానికి, పరామర్శించడానికి ఆయన ప్రత్యేకమైన ఏర్పాట్లు చేశారు. ఓ రిసార్ట్‌లో 50 గదులు బుక్ చేసి మరీ బాధిత కుటుంబాలక కోసం ప్రత్యేక బస్సులను పెట్టారు. వాటిల్లోనే వీరంతా రిసార్ట్ రానుండగా విజయ్ వారందరినీ పరామర్శించనున్నారు.

పార్టీ వర్గాల సమాచారం ప్రకారం విజయ్ అక్టోబర్ 27వ తేదీన చెన్నై శివార్లలోని ఒక రిసార్ట్‌లో బాధిత కుటుంబాలను కలవనున్నారు. ఈ సమావేశం కోసం టీవీకే పార్టీ ఏకంగా 50 గదులను బుక్ చేసినట్లు విశ్వసనీయ వర్గాలు వెల్లడించాయి. ఈ ఏర్పాటు ద్వారా బాధిత కుటుంబాల ప్రతినిధులను ఒక్కొక్కరినీ విడివిడిగా కలిసి, వారి బాధను పంచుకుని, వ్యక్తిగతంగా సానుభూతి తెలియజేయాలని విజయ్ భావిస్తున్నారు. వాస్తవానికి ఆయన నేరుగా కరూర్ వెళ్లి మృతుల కుటుంబాలను పరామర్శించాలనుకున్నారు. అయితే భద్రతా కారణాల దృష్ట్యా, అలాగే శాంతిభద్రతల సమస్యలు తలెత్తకుండా ఉండేందుకు ప్రభుత్వం ఆయన పర్యటనకు అనుమతి నిరాకరించింది. దీంతో బాధిత కుటుంబ సభ్యులందరినీ చెన్నైకి తీసుకు వచ్చి పరామర్శించేందుకు ఈ ప్రత్యామ్నాయ మార్గాన్ని ఎంచుకున్నట్లు పార్టీ స్పష్టం చేసింది."మేము సమావేశ స్థలానికి చేరుకోవడానికి టీవీకే పార్టీ వారు ప్రత్యేక బస్సును ఏర్పాటు చేశారు. మా కుటుంబాల నుంచి చాలా మంది సభ్యులు ఈ పరామర్శ కార్యక్రమానికి వెళ్తున్నాం" అని బాధిత కుటుంబానికి చెందిన ఒక సభ్యుడు విలేకరులతో మాట్లాడుతూ తెలిపారు. కరూర్ ర్యాలీలో జరిగిన ఈ తొక్కిసలాట సంఘటన యావత్ దేశాన్ని దిగ్భ్రాంతికి గురి చేసింది. ఈ దుర్ఘటనకు సంబంధించి నిర్వాహకులపై కేసు నమోదు చేసిన పోలీసులు టీవీకే పార్టీకి చెందిన కొందరిని అరెస్టు చేశారు. దీనిపై మరింత పారదర్శకమైన, స్వతంత్ర దర్యాప్తు జరిపించాలని కోరుతూ విజయ్ పార్టీ మద్రాస్ హైకోర్టును ఆశ్రయించింది. మొదట్లో ఈ విజ్ఞప్తిని న్యాయస్థానం వ్యతిరేకించినప్పటికీ అనంతరం ఈ కేసు విచారణ కోసం ప్రత్యేక దర్యాప్తు బృందాన్ని ఏర్పాటు చేయాలని ఆదేశించింది. మరోవైపు ఇలాంటి అవాంఛనీయ సంఘటనలు పునరావృతం కాకుండా నిరోధించడానికి ప్రమాణ నిర్వహణ విధానాలు రూపొందించే వరకు జాతీయ రహదారులపై ఏ రాజకీయ పార్టీ సభలకూ అనుమతి ఇవ్వబోమని తమిళనాడు రాష్ట్ర ప్రభుత్వం కీలక ప్రకటన చేసింది.

# కర్నూలు బస్సు ప్రమాదంలో వీడిన మిస్టరీ

ఇంటి వద్ద దించేందుకు శివశంకర్ తుగ్గలి బయల్దేరాడు. మార్గమధ్యంలో కియా షోరూం వద్ద ఓ పెట్రోల్ బంకులో ఇంధనం నింపుకున్నారు. రోడ్డుపైకి వచ్చిన కొద్దిసేపటికే వారి బైక్ అదుపుతప్పి స్కిడ్ అయింది. వేగంగా కుడివైపున ఉన్న డివైడర్‌ను ఢీకొట్టడంతో ఇద్దరూ కిందపడిపోయారు. ఈ ఘటనలో తీవ్ర గాయాలపాలైన శివశంకర్ అక్కడికక్కడే మృతి చెందాడు. స్వల్ప గాయాలైన ఎర్రిస్వామి, రోడ్డుపై ఎగిరిపడిన తన స్నేహితుడిని, రోడ్డు మధ్యలో ఉన్న బైక్ ను పక్కకి తీయాలని అనుకున్నాడు.

శివశంకర్‌ను రోడ్డు పక్కకు లాగేందుకు ఎర్రిస్వామి ప్రయత్నిస్తున్న సమయంలోనే, ట్రావెల్స్ బస్సు వేగంగా వచ్చింది. రోడ్డు మధ్యలో పడి ఉన్న వారి బైక్‌ను చాలాదూరం ఈడ్చుకెళ్లింది. దాంతో ఒక్కసారిగా నిప్పురవ్వలు చెలరేగి మంటలు వ్యాపించాయి. ఈ క్రమంలోనే బస్సు పూర్తిగా దగ్ధమైంది. బస్సు మంటల్లో చిక్కుకోవడం చూసిన ఎర్రిస్వామి భయపడి తన స్వగ్రామం తుగ్గలి వెళ్లిపోయాడు. కాగా, ఈ ఘోర దుర్ఘటనలో 19 మంది ప్రయాణికులు సజీవదహనమైనట్లు రాష్ట్ర హోంమంత్రి అనిత నిన్న ప్రకటించిన విషయం విదితమే. మొదట ఇది రోడ్డు ప్రమాదంగా భావించినా, ఎర్రిస్వామి వాంగ్మూలంతో ప్రమాదానికి దారితీసిన పరిస్థితులపై స్పష్టత వచ్చింది.

# మునిసిపాలిటీలకు భారీగా నిధుల విడుదల

హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)తెలంగాణలోని పురపాలక సంఘాల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం భారీగా నిధులు మంజూరు చేసింది. రాష్ట్రవ్యాప్తంగా 138 మున్సిపాలిటీలు, కార్పొరేషన్ల పరిధిలో అభివృద్ధి పనుల కోసం రూ. 2,780 కోట్లను విడుదల చేస్తూ రేవంత్ రెడ్డి సర్కార్ కీలక ఉత్తర్వులు జారీ చేసింది. ఈ నిధులతో మొత్తం 2,432 పనులకు ప్రభుత్వం ఆమోదం తెలిపింది. గ్రేటర్ హైదరాబాద్ మినహా రాష్ట్రంలోని అన్ని మున్సిపాలిటీలలో అభివృద్ధి పనులను వేగవంతం చేయాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. ఈ క్రమంలో, మంజూరైన పనులకు సంబంధించి తక్షణమే టెండర్ల ప్రక్రియను ప్రారంభించి పనులు చేపట్టాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సంబంధిత అధికారులను ఆదేశించారు. ముఖ్యంగా, కొత్తగా ఏర్పాటైన మున్సిపాలిటీలు, సమీప గ్రామాలను విలీనం చేసుకున్న పురపాలక సంఘాల్లో అభివృద్ధి పనులకు అధిక ప్రాధాన్యం ఇవ్వాలని ఆయన స్పష్టమైన సూచనలు చేశారు. 'తెలంగాణ రైజింగ్ విజన్ 2027'లో భాగంగా గ్రేటర్ హైదరాబాద్‌తో పాటు రాష్ట్రంలోని ఇతర పట్టణాలను కూడా 'గ్రోత్ హబ్'లుగా తీర్చిదిద్దాలన్న ప్రభుత్వ లక్ష్యానికి అనుగుణంగా ఈ నిధుల కేటాయింపు జరిగిందని ఉన్నతాధికారులు తెలిపారు. ఈ నిర్ణయంతో రాష్ట్రంలోని పట్టణ ప్రాంతాల్లో మౌలిక వసతుల కల్పన, అభివృద్ధి పనులు మరింత ఊపందుకోనున్నాయి.

# హైదరాబాద్‌లో కాల్పుల కలకలం

హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)హైదరాబాద్ నగరంలో కాల్పుల కలకలం రేగింది. శనివారం సాయంత్రం చాదర్‌ఘాట్ ప్రాంతంలో ఇద్దరు సెల్ ఫోన్ దొంగలపై సౌత్ ఈస్ట్ జోన్ డీసీపీ సాయి చైతన్య స్వయంగా కాల్పులు జరిపారు. తనపై కత్తితో దాడికి యత్నించడంతో ఆయన ఆత్మరక్షణ కోసం కాల్పులు జరపాల్సి వచ్చింది. ఈ ఘటనలో ఇద్దరు దొంగలకు గాయాలయ్యాయి. వివరాల్లోకి వెళితే, డీసీపీ సాయి చైతన్య శనివారం సాయంత్రం నగర పోలీస్ కమిషనర్ కార్యాలయంలో సమావేశం ముగించుకుని తిరిగి తన కార్యాలయానికి వస్తుండగా ఈ ఘటన చోటుచేసుకుంది. చాదర్‌ఘాట్ విక్టరీ ప్లే గ్రౌండ్ సమీపంలో ఇద్దరు వ్యక్తులు ఒకరి నుంచి సెల్‌ఫోన్ లాక్కొని పారిపోవడాన్ని ఆయన గమనించారు. వెంటనే అప్రమత్తమైన డీసీపీ, తన గన్‌మెన్‌తో కలిసి వారిని పట్టుకునేందుకు వెంబడించారు. ఈ క్రమంలో దొంగల్లో ఒకరు డీసీపీపై కత్తితో దాడికి ప్రయత్నించాడు. ఈ క్రమంలో జరిగిన తోపులాటలో డీసీపీ కిందపడిపోయారు. అనంతరం ఇద్దరు దొంగలు పారిపోయేందుకు ప్రయత్నించగా డీసీపీ, గన్ మెన్ రెండు రౌండ్లు కాల్పులు జరిపారు. దాంతో దొంగలు గాయపడి, పోలీసులకు పట్టుబడ్డారు. పోలీసులు ఇద్దరినీ అదుపులోకి తీసుకుని చికిత్స నిమిత్తం బంజారాహిల్స్ ఆసుపత్రికి తరలించారు. ఈ ఘటనతో స్థానికంగా ఉద్రిక్త వాతావరణం నెలకొంది. సమాచారం అందుకున్న సౌత్ ఈస్ట్ జోన్ పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని దర్యాప్తు చేపట్టారు. స్వల్పంగా గాయపడిన డీసీసీ సాయి చైతన్యకు మలక్ పేట ఆసుపత్రిలో చికిత్స అందించారు. పట్టుబడిన నిందితుడి నేర చరిత్రపై పోలీసులు ఆరా తీస్తున్నారు. విధి నిర్వహణలో డీసీపీ సాయి చైతన్య చూపిన చొరవ, ధైర్యాన్ని పోలీసు ఉన్నతాధికారులు అభినందించారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసుకుని దర్యాప్తు కొనసాగిస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

# అంబేద్కర్ విగ్రహం దగ్గర తేల్చుకుందాం

హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) రాష్ట్ర కేబినెట్ సమావేశంపై మాజీ మంత్రి హరీశ్ రావు చేసిన 'దండుపాళ్యం బ్యాచ్' వ్యాఖ్యలపై మంత్రి అడ్లూరి లక్ష్మణ్ తీవ్రస్థాయిలో మండిపడ్డారు. పదేళ్ల బీఆర్ఎస్ పాలన, రెండేళ్ల కాంగ్రెస్ పాలనపై బహిరంగ చర్చకు సిద్ధమా అంటూ హరీశ్ రావుకు ఆయన సవాల్ విసిరారు. హైదరాబాద్‌లోని అంబేద్కర్ విగ్రహం వద్దకు తాము వస్తామని, చర్చకు మీరు వస్తారా? అని సూటిగా ప్రశ్నించారు. సిద్దిపేటలో మీడియాతో మాట్లాడిన అడ్లూరి లక్ష్మణ్, హరీశ్ రావు వ్యాఖ్యలు చాలా బాధ కలిగించాయన్నారు. "ఒక ఉద్యమ నాయకుడు అయి ఉండి కేబినెట్‌ను అలా సంబోధించడం సిగ్గుచేటు. 2004లో ఉమ్మడి రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీలో హరీశ్ రావు మంత్రిగా పనిచేశారు, ఆ విషయం ఆయన మరవొద్దు. మా కేబినెట్ మీటింగ్ ప్రజల అవసరాల కోసమే అంతే తప్ప, దండుపాళ్యంలా దోచుకోవడానికి కాదు" అని ఆయన స్పష్టం చేశారు.పదేళ్లు అధికారంలో ఉన్న బీఆర్ఎస్ నేతలు ఇలా మాట్లాడటం దారుణమన్నారు. ఒక మాజీ ఎమ్మెల్యేతో, తన భజన మండలితో తనను తిట్టించడం ఎంతవరకు సమంజసమని హరీశ్‌ను ప్రశ్నించారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి 20 నెలలు కూడా కాకముందే ఇంతగా టార్గెట్ చేయడం సరికాదన్నారు. దళిత ముఖ్యమంత్రి, ఇంటికో ఉద్యోగం లాంటి హామీలను బీఆర్ఎస్ నెరవేర్చిందా? అని నిలదీశారు. పదేళ్లలో ఒక్కరికైనా నియామక పత్రం ఇచ్చారా? అని అడిగారు. "ముఖ్యమంత్రిని, మంత్రులను ఏకవచనంతో మాట్లాడటం సరికాదు. బీఆర్ఎస్ చేసిన అప్పులకు వడ్డీలు కట్టుకుంటూనే మేము సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నాం. ఎన్నికల్లో ఇచ్చిన హామీలు నెరవేర్చకపోతే ప్రజలే మాకు బుద్ధి చెబుతారు" అని అన్నారు. 42 శాతం బీసీ రిజర్వేషన్‌ను కేంద్రం ఎందుకు అమలు చేయడం లేదో రాష్ట్రంలోని ఇద్దరు కేంద్ర మంత్రులు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. తనకు ఆస్తులు, ఫామ్ హౌస్‌ల కన్నా దళితుల ఆత్మగౌరవమే ముఖ్యమని, త్వరలో జరగనున్న జూబ్లీహిల్స్, గ్రామస్థాయి ఎన్నికల్లో ప్రజలు ఎవరికి మద్దతిస్తారో చూద్దామని అడ్లూరి లక్ష్మణ్ పేర్కొన్నారు.

# హైదరాబాదులో రూ.4.9 కోట్ల బ్యాంకు ఫ్రాడ్ కేసు

## -ఏడుగురికి జైలు శిక్ష

హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)20 ఏళ్ల తర్వాత తీర్పు సీబీఐ కోర్టులో విచారణ ఏడుగురు దోషులుగా నిర్ధారణ హైదరాబాద్‌లోని కార్పొరేషన్ బ్యాంకులో సుమారు రూ.4.9 కోట్ల మోసానికి సంబంధించిన కేసులో సీబీఐ ప్రత్యేక న్యాయస్థానం కీలక తీర్పు వెలువరించింది. బ్యాంకు మాజీ సీనియర్ మేనేజర్‌తో సహా ఏడుగురిని దోషులుగా నిర్ధారించి, వారికి జైలు శిక్ష విధించింది. ఈ విషయాన్ని సీబీఐ శనివారం ఒక ప్రకటనలో తెలిపింది. వివరాల్లోకి వెళితే కార్పొరేషన్ బ్యాంక్ బంజారాహిల్స్ బ్రాంచ్‌లో అప్పటి సీనియర్ మేనేజర్‌గా పనిచేసిన టి. చంద్రకాంత్‌కు రెండేళ్ల కఠిన కారాగార శిక్షతో పాటు రూ.20,000 జరిమానా విధించారు. ఈ కేసులో రుణాలు పొందిన ప్రైవేటు వ్యక్తులైన వి.ఎన్.ఎస్.సి. బోస్, వి. రాజశ్రీ, కొండా శేఖర్ రెడ్డి, ఎన్.వి.పి. నంద కిశోర్, హెచ్. రాజశేఖర్ రెడ్డిలకు ఏడాది చొప్పున కఠిన కారాగార శిక్ష, రూ.55,000 జరిమానా విధిస్తూ కోర్టు తీర్పు చెప్పింది. నకిలీ, కల్పిత పత్రాల ఆధారంగా రూ.4.9 కోట్ల విలువైన గృహ రుణాలను మంజూరు చేసి బ్యాంకును మోసం చేశారన్న ఆరోపణలపై సీబీఐ 2004 సెప్టెంబర్ 29న చంద్రకాంత్‌తో సహా 16 మందిపై కేసు నమోదు చేసింది. లోతైన విచారణ జరిపిన సీబీఐ, 2007 మార్చి 30న చంద్రకాంత్‌తో పాటు మరో 11 మందిపై ఛార్జిషీట్ దాఖలు చేసింది. నిందితులందరూ కుమ్మక్కై, బ్యాంకింగ్ నిబంధనలను ఉల్లంఘించి, తమ అధికారిక హోదాలను దుర్వినియోగం చేస్తూ తప్పుడు పత్రాలతో రుణాలు పొంది బ్యాంకుకు నష్టం కలిగించారని విచారణలో తేలింది. రెండు దశాబ్దాలకు పైగా సాగిన సుదీర్ఘ విచారణ అనంతరం, హైదరాబాద్‌లోని సీబీఐ కేసుల ప్రత్యేక న్యాయమూర్తి 2025 అక్టోబర్ 24న తీర్పు వెలువరించి ఏడుగురిని దోషులుగా తేల్చారు. ఇదిలా ఉండగా, ఘజియాబాద్‌లోని సీబీఐ ప్రత్యేక కోర్టు కూడా అక్టోబర్ 18న మరో బ్యాంకు మోసం కేసులో తీర్పు ఇచ్చింది. యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, నోయిడా ఎస్ఎస్ఐ బ్రాంచ్ మేనేజర్ మనోజ్ శ్రీవాస్తవకు నాలుగేళ్ల జైలు శిక్ష, రూ.30,000 జరిమానా విధించింది. 2007-09 మధ్యకాలంలో తన పదవిని దుర్వినియోగం చేసి బ్యాంకుకు నష్టం కలిగించారనే ఆరోపణలపై 2010లో ఆయనపై కేసు నమోదైంది.

PRAJA PRASHNA
ప్రజా ప్రశ్న
RNI : TELTEL/2021/80267
తెలుగు దినపత్రిక
ఆదివారం 26 అక్టోబర్2025

## రోడ్లన్నీ గోతుల మయం..!!

**- మరమ్మతులు చేయక ప్రయాణికుల ఇబ్బందులు.**

**- ప్రమాదాల బారిన పడుతున్న వాహనదారులు..**





జూలూరుపాడు (ప్రశ్న న్యూస్) అక్టోబర్ 25: కొన్ని రోజులుగా కురుస్తున్న వర్షాలకు మండలంలోని రోడ్లన్నీ దెబ్బతిన్నాయి. అడుకో గుంత. గజానికో గొయ్యిలా రోడ్ల పరిస్థితి మారింది. గుంతల రోడ్లపై ప్రయాణం వాహనదారులకు ప్రాణసంకటంలా ఉంది. రోడ్లపై వర్షపు నీరు నిలువడంతో ఎక్కడ గుంత ఉందో. ఎక్కడ లేదో తెలియక ప్రయాణికులు ప్రమాదాలకు గురవుతున్నారు. రోడ్లు మరమ్మతులు చేయక పరిస్థితి మరింత దారుణంగా మారుతోంది. గుంటలుగా మారిన రోడ్లపై నడిపిన బైక్‌లు, ఆటోలు ప్రమాదాలకు గురవుతున్నాయి. మండల పరిధిలోని మాచినిపేట గ్రామం గుంటల వద్ద శనివారం ఓ ద్విచక్ర వాహనదారుడు అదుపుతప్పి కింద పడిపోయాడు ప్రాణాపాయం తప్పినా తీవ్ర గాయలతో ఆసుపత్రి పాలయ్యాడు.

మొన్నటి వరకు బాగా ఉన్న రోడ్లు వర్షాలకు దెబ్బతింటే.. అప్పటికే ధ్వంసమైన రహదారులు మరింత అధ్వానంగా మారింది. కంకర తేలి అసలు ఇవి బీటీ రోడ్లేనా అనేంతగా పాడయ్యాయి. గుంతల రోడ్లపై వాహనదారులు, ప్రయాణికులు పడిపోయి గాయపడుతున్నారు. గ్రామీణప్రాంతం నుండి పట్టణ ఆస్పత్రులకు వెళ్లే రోగుల పరిస్థితి మరింత దయనీయంగా మారింది. రోడ్లు బాగా లేక వచ్చిన ఆదాయం వాహనాల రిపేర్లకే సరిపోతోందని ఆటో డ్రైవర్లు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ద్విచక్ర వాహనదారులు సైతం బైక్ రిపేర్లకు వందల్లో వెచ్చిస్తున్నారు. అధికారులు స్పందించి పాడైన రోడ్లకు మరమ్మతులు చేయించాలని, ప్రాణ, ఆర్థికనష్టాల నుంచి కాపాడాలని తమను కాపాడాలని ప్రజలు వేడుకుంటున్నారు.

### దాతృత్వం సాటిన టీచర్ రామారావు.

### వృద్ధులకు వితంతువులకు చీరల పంపిణీ.



తల్లాడ, అక్టోబర్ 25 (ప్రశ్ననూస్) : మండల పరిధిలో అన్నారు గూడెం గ్రామంలో దివ్య కారుణ్య దేవాలయంలో పురవీధులలో మరియాతల్లి ఊరేగింపు పండుగ కొనియాడారు. అదేవిధంగా పండగ సందర్భంగా దేవాలయ సంఘంలో వృద్ధులకు వితంతువులకు టీచర్ రామారావు చీరలు పంపిణీ చేశారు. వారు మాట్లాడుతూ. నేను చిన్నతనం నుంచి ఎంతో కష్టపడి చదువుకొని గత సంవత్సరం ప్రభుత్వ ఫ్యూచర్ ఉద్యోగం సంపాదించాను. దానిలో భాగంగా నాకు వచ్చిన శాలరీలో కొంతవరకు పేదలకు వృద్ధులకు వితంతువులకు వికలాంగులకు సహాయం చేయాలని ఉంది. అంతేకాకుండా నాకు వీలైనంతవరకు వృద్ధులకు పేదలకు ఎల్లవేళలా నాకు తోచిన సహాయం చేస్తాను అని చెప్పారు. అనంతరం దివ్య కారుణ్య దేవాలయంలో దివ్య బలి పూజ లు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తల్లాడ లూర్ధుమాత దేవాలయ సహాయక ఫాదర్ మరియన్న, పంతులు. జోజి, ఆంధ్రప్ప, సంతోష్, జకరయ్య, సంఘ పెద్దలు సువార్త, పుష్పమ్మ, రాణి, విశ్వాసులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## భక్తి శ్రద్ధలతో నాగుల చవితి..!!



జూలూరుపాడు (ప్రశ్న న్యూస్) అక్టోబర్ 25: మండలపరిధిలోని పలుగ్రామాలలో శనివారం నాగుల చవితి పర్వదినాన్ని పురస్కరించుకుని గ్రామ ప్రజలు భక్తిశ్రద్ధలతో నాగుల చవితి పూజలు జరుపుకున్నారు. మహిళలు వేకువజామున అభ్యంగ స్నానం ఆచరించి పుట్టల వద్దకు తరలి వెళ్లారు. ఆయా పుట్టలవద్ద పూజలు నిర్వహించి పుట్టలకొలువులలో పాలు పోసి తమ ఇష్టదైవాన్ని ప్రార్థించుకున్నారు. పాలతో పాటు నువ్వులు, బెల్లంతో చేసిన చిమ్మిలీ, చలివిడి, తేగలు, బుర్రగుంజు, కోడిగుడ్లు,పిండి పదార్థాలు పుట్టలో వేసి నమస్కరించి కున్నారు. మహిళలు పుట్టమన్ను తాకి ఆయురారోగ్యాలతో సౌభాగ్యంగా జీవించేలా దీవించాలని నాగ దేవతను కోరుకున్నారు. అనంతరం పుట్టల వద్ద చిన్నారులు, యువతీ యువకులు, సందడి చేశారు. గ్రామీణ ప్రాంతాల్లో పలుచోట్లఉన్న శివాలయాల్లో శివుడికి అభిషేకాలు, నాగదేవతలకు అత్యంత భక్తి శ్రద్ధలతో మహిళలు పుట్టలో పాలు పోసి పూజలు చేశారు. మండలంలోని కాకర్ల గ్రామంలో పాలగుట్టపై వేంచేసి ఉన్న సంతాన వేణుగోపాలస్వామికి, పాపకొల్లు గ్రామంలోని ఉమా మహేశ్వర స్వామికి, జూలూరుపాడు లోని శ్రీకృష్ణుని ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఆలయ యూనియన్ ప్రతిష్టను దెబ్బతీయాలనే కుట్రలు విఫలమౌతాయి - ఉద్యోగుల యూనియన్ హెచ్చరిక

**- వాస్తవాలు ధృవీకరించకుండా ప్రచారం చేయొద్దు - పాత్రికేయులకు విజ్ఞప్తి**

**- రాజన్న ఆలయ ఉద్యోగుల మధ్య విభేదాల వార్తలు అసత్యం**

**- వేములవాడ దేవస్థానం ఉద్యోగుల యూనియన్ స్పష్టం**



వేములవాడ (ప్రశ్న న్యూస్)వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం ఉద్యోగుల మధ్య విభేదాలు ఉన్నాయన్న వార్తలు, సోషల్ మీడియా పోస్టులు వాస్తవానికి దూరమని దేవస్థానం ఉద్యోగుల యూనియన్ శనివారం ఖండించింది.ఆలయ యూనియన్ తరఫున శనివారం విడుదల చేసిన ప్రకటనలో,ఒక ఉద్యోగిపై పరిపాలన పరంగా ఒత్తిడి తెచ్చినట్లు ప్రచారం అవుతున్న కథనాలు పూర్తిగా నిరాధారమని పేర్కొంది. సోషల్ మీడియాలో "రాజన్న ఆలయ ఉద్యోగుల మధ్య విభేదాలు" అంటూ ప్రచారం చేయడం ద్వారా యూనియన్ ప్రతిష్టను దెబ్బతీసే ప్రయత్నం జరుగుతోందని యూనియన్ ప్రతినిధులు ఆవేదన వ్యక్తంచేశారు.ఉద్యోగుల యూనియన్ ఎల్లప్పుడూ ఉద్యోగుల సంక్షేమం, చట్టబద్ధమైన హక్కుల సాధన కోసం మాత్రమే కృషి చేస్తుందని, దేవస్థానం పరిపాలన వ్యవహారాల్లో జోక్యం చేసుకోదని వారు స్పష్టం చేశారు. వ్యక్తిగత ప్రయోజనాల కోసం వ్యవస్థను దుర్వినియోగం చేసే చర్యలను యూనియన్ ప్రోత్సహించదని తెలిపారు.ఉద్యోగుల యూనియన్ పేరును తప్పుగా ప్రస్తావించే లేదా వాస్తవాలకు విరుద్ధంగా వార్తలను ప్రచురించే మీడియా సంస్థలపై చట్టపరమైన చర్యలు తీసుకునే హక్కు తమకు ఉందని హెచ్చరించారు.దేవస్థానం ఉద్యోగుల యూనియన్‌కు సంబంధించిన విషయాలను ప్రచురించే ముందు వాస్తవాలను ధృవీకరించుకోవాలని, నిర్ధారణ లేకుండా ప్రచారం చేయడం పత్రికా విలువలకు విరుద్ధమని పలువురు పాత్రికేయులకు విజ్ఞప్తి చేశారు.

# లా విద్యార్థుల సమస్యలపై రిజిస్ట్రార్ కు బిఎస్ఎస్ నేతల వినతిపత్రం

### హాస్టల్ వసతి, స్పాట్ అడ్మిషన్లపై బిఎస్ఎస్ డిమాండ్



కరీంనగర్ (ప్రశ్న న్యూస్)బహుజన సంక్షేమ సంఘం (బిఎస్ఎస్) కరీంనగర్ జిల్లా అధ్యక్షులు తాంద్ర భూమేశ్వర్ ఆధ్వర్యంలో నేతల బృందం శనివారం శాతవాహన యూనివర్సిటీ వైస్ చాన్సలర్, రిజిస్ట్రార్‌లను కలిసి వినతి పత్రం సమర్పించింది.ఎల్ఎల్‌బీ కోర్సు చదువుతున్న విద్యార్థులకు క్యాంపస్‌లో హాస్టల్ వసతి కల్పించాలని, లా కోర్సులో ఖాళీగా ఉన్న సీట్లను భర్తీ చేసేందుకు స్పాట్ అడ్మిషన్ ప్రక్రియను తక్షణమే ప్రారంభించాలని కోరారు.ఈ నేపథ్యంలోవైస్ చాన్సలర్, రిజిస్ట్రార్ లు వినతి పత్రాన్ని స్వీకరించి సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో బిఎస్ఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి గుంటుక శ్రీనివాస్, హుజురాబాద్ ఇంచార్జి గుడ్ మహేందర్, బివిఎస్ జిల్లా నాయకులు శ్రీధర్, మధుసూదన్ తదితరులు పాల్గొన్నారు.

# సిఐటియు జిల్లా మహాసభలను విజయవంతం చేద్దాం - మహిళా బీడీ కార్మికులకు పిలుపు

**రత్నంపేటలో మహిళా బీడీ కార్మికుల ఆధ్వర్యంలో**

**కరపత్రం విడుదల**

**సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యులు**

**: గురిజాల శ్రీధర్**



బోయినిపల్లి (ప్రశ్న న్యూస్)రాజన్న సిరిసిల్ల జిల్లా, బోయినిపల్లి మండలం, రత్నంపేట గ్రామంలో మహిళా బీడీ కార్మికుల ఆధ్వర్యంలో శనివారం జిల్లా సిఐటియు 4వ మహాసభల కరపత్రం విడుదల చేయడం జరిగింది. ఈనెల 29, 30 తేదీలలో సిరిసిల్లలో జరగనున్న మహాసభలను విజయవంతం చేయాలని మహిళా కార్మికులకు సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యులు గురిజాల శ్రీధర్ పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా శ్రీధర్ మాట్లాడుతూ రాజన్న సిరిసిల్లజిల్లాలో బీడీ పరిశ్రమల్లో పనిచేస్తున్న మహిళా కార్మికులకు నెలకు 26 రోజులు పని కల్పించాలని, వేతనాల కోతలు నిలిపివేయాలని, నాణ్యమైన ఆకు, తంబాకు అందించాలని, ప్రతి బీడీ కార్మికురాలికి రూ.4 వేల పెన్షన్ అందించాలని డిమాండ్ చేశారు.అలాగే బీడీ కార్మికుల ఆరోగ్య రీత్యా జిల్లా కేంద్రంలో ఈఎస్ఐ హాస్పిటల్ నిర్మించాలని, ఈ దిశగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు బీడీ యాజమాన్యాలతో చర్చలు జరిపి సానుకూలంగా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈఎస్ఐ హాస్పిటల్ ఏర్పాటు కోసం ఎంపీ బండి సంజయ్ ప్రత్యేకంగా దృష్టి సారించాలని ప్రత్యేకంగా విజ్ఞప్తి చేశారు.మహాసభలను భారీ స్థాయిలో విజయవంతం చేయాలని మహిళా బీడీ కార్మికులకు ఆయన పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో మహిళా బీడీ కార్మిక సోదరీమణులు గురిజాల మమత, గోండా జ్యోతి,సరిత,ఇటిక్యాల నిర్మల, ఇటిక్యాల విమల,అత్తన జమున,అత్తేణ లచ్చవ్వ, గర్వందుల మానస తదితరులు పాల్గొన్నారు.

## రండి టీ తాగుతూ మాట్లాడుకుందాం.ఏపిజిఇఎ అధ్యక్షురాలుశాంతి దుర్గ



శ్రీకాళహస్తి(ప్రశ్న న్యూస్)శ్రీ కాళహస్తిలో కూటమి ప్రభుత్వం ఇచ్చినటువంటి హామీలను నెరవేర్చుకునే విధంగా కార్యాచరణ చేపడతాం శ్రీకాళహస్తి ఏపిజిఇఎ అధ్యక్షురాలుశాంతి దుర్గ.ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం ఏపిజిఇఎ శ్రీకాళహస్తిలోని సిడిపిఓ కార్యాలయంనందు రాష్ట్ర అధ్యక్షులు మరియు జిల్లా అధ్యక్షులు సూచనల మేరకు రండి టీ తాగుతూ మాట్లాడుకుందాం అనే కార్యక్రమాన్ని భోజన విరామ సమయంలో శ్రీకాళహస్తి సిడిపిఓ శాంతి దుర్గ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో సిడిపిఓ శాంతి దుర్గ మాట్లాడుతూకూటమి ప్రభుత్వం ఇచ్చినటువంటి హామీలలో డిఏ గురించి రావలసిన డి ఏ ల గురించి, పిఆర్సి అరియర్స్ మరియు రావాల్సిన బకాయిల గురించి సుధీర్ఘంగా చర్చించారు.ఈ కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర అధ్యక్షుల వారి ప్రభుత్వానికి చేసిన విన్నపాలు వీడియో లను ప్రదర్శించడం జరిగినది. ఈ కార్యక్రమం లో ఏ పి జి ఇ ఎ శ్రీకాళహస్తి అధ్యక్షురాలు శాంతి దుర్గ, కార్యదర్శులు శ్రీనాథ్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

PRAJA PRASHNA
ప్రజాప్రశ్న
RNI : TELTEL/2021/80267
తెలుగు దినపత్రిక
ఆదివారం 26 అక్టోబర్2025

## తల్లాడ లో రహదారులు,డ్రైనేజీ సమస్యను పరిష్కరించాలి. సిపిఎం.



తల్లాడ, అక్టోబర్ 25 (ప్రశ్నన్యూస్) : మండల కేంద్రంలో రహదారులు డ్రైనేజీ సమస్యలు వెంటనే పరిష్కరించాలని సిపిఎం పార్టీ తల్లాడ మండల కమిటీ ఆధ్వర్యంలో శనివారం నిరసన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి పార్టీ డివిజన్ కార్యదర్శి శీలం సత్యనారాయణ రెడ్డి మాట్లాడుతూ, తల్లాడ మండల కేంద్రం నుండి అటు భద్రాచలం మణుగూరు చత్తీస్గడ్ ఒరిస్సా మరియు ఇటు సత్తుపల్లి రాజమండ్రి విశాఖపట్నం ప్రాంతాలకు వెళ్ళు వాహనాలకు ప్రధాన కూడలిగా ఉన్న తల్లాడ లో రోడ్ల పరిస్థితి అతి దారుణంగా ఉందని రోడ్లపై ఉన్న గుంటలు పక్కనే ఉన్న డ్రైనేజీ సమస్య మరియు తల్లాడ కు సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు చేయాలని ట్రాఫిక్ సిగ్నల్స్ ఏర్పాటు చేయాలని ట్రాఫిక్ కానిస్టేబుల్స్ ఏర్పాటు చేయాలని అంతే కాకుండా రోడ్లపై స్పీడ్ బ్రేకర్స్ ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి అయినాల రామలింగేశ్వర రావు, మండల నాయకులు నల్లమోతు మోహన్ రావు, షేక్ మస్తాన్, సత్తెనపల్లి నరేష్, మన్నేపల్లి రామారావు, పులి వెంకట నరసయ్య ,చల్ల నాగేశ్వరావు , మన్నేపల్లి అర్జున్ రావు, కర్లకంత శ్రీను, నారికొండ రవి, తదితరులు పాల్గొన్నారు.

## ప్రధానమంత్రి ఆవాస్ యోజన 2.0 పై అవగాహన




మేడ్చల్ (ప్రశ్న న్యూస్) ప్రధానమంత్రి ఆవాస్ యోజన 2.0 అంగీకర అవగాహన కార్యక్రమానికి విశేష స్పందన లభించింది. గుండ్ల పోచంపల్లి మున్సిపల్ పరిధిలోని గుండ్ల పోచంపల్లి కండ్లకోయ గౌడవెల్లి జ్ఞానాపూర్ వార్డులలో ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు కమిషనర్ వెంకట గోపాల్ అవగాహన కల్పించారు. ఇందిరమ్మ కమిటీ సభ్యులతో కలిసి వివరాలను లబ్ధిదారులకు వివరించారు. ఇదేవిధంగా ఇప్పటికే ప్రారంభించిన ఇండ్ల పనుల పురోగతిని లబ్ధిదారుల నుండి అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం నుండి రావలసిన ఆర్థిక సహాయం సమయానికి అందుతుందా లేదా అని అడిగి తెలుసుకున్నారు. తమకు సహకరిస్తున్నందుకు కమిషనర్ కు లబ్ధిదారులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గుండ్ల పోచంపల్లి మున్సిపల్ కమిషనర్ వెంకట గోపాల్ తో పాటు హౌసింగ్ ఏఈ కమలాకర్, వార్డ్ ఆఫీసర్స్ సాయి సతీష్ శ్రీజ చాణిక్య కార్యదర్శి మహిపాల్ రెడ్డి,బిల్ కలెక్టర్ జైపాల్ రెడ్డి ఇందిరమ్మ కమిటీ సభ్యులు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మోహన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పుస్తె, మెట్టెలు అందజేసిన మాజీ సర్పంచ్



మేడ్చల్ (ప్రశ్న న్యూస్) ఎల్లంపేట మున్సిపల్ పరిధిలోని శ్రీరంగవరంలో లక్ష్మీపతి అనసూయ దంపతుల కూతురు పెళ్లికి ఆ గ్రామ మాజీ జెడ్పిటిసి శైలజ విజయ నందా రెడ్డి, మాజీ సర్పంచ్ విజయనందారెడ్డి విజయ నందా రెడ్డిపుస్తె,మేట్టెలు అందజేశారు. ఈ సందర్భంగా ఆ గ్రామ మాజీ సర్పంచ్ విజయ నందా రెడ్డి రెడ్డి మాట్లాడుతూ ఇక నుండి గ్రామంలో ఎవరు వివాహం చేసుకున్న అడిగిన వెంటనే చూస్తే మేట్టెలు అందజేస్తామని తెలిపారు. గ్రామంలో ఆనందంగా వివాహాలు విజయ నందా రెడ్డిజరగాలంటే సంకల్పంతో పెండ్లి అయ్యే కొత్త జంటకు పుస్తెలు మెట్టెలు అందజేస్తామని తెలిపారు. గ్రామంలో ఎవరైనా పెళ్లి చేసుకుని కొత్త జంటలకు మా కుటుంబం అయినా మాజీ జెడ్పిటిసి అమ్మగారి శైలజ విజయ నంద రెడ్డి, మాజీ సర్పంచ్ విజయ నందా రెడ్డి, అమ్మగారి పెంటారెడ్డి, మా కుటుంబం అయినాఅమ్మగారి బాలమణి, అమ్మగారి తేజస్వి రెడ్డి, తరఫున నూతన వధూవరులకు పూస్తే మెట్టెలు అందజేస్తామని తెలిపారు. శ్రీరంగవరం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బిక్షపతి, మాజీ సర్పంచ్ నరసింహ, మాజీ ఎంపిటిసి కాటిక ప్రకాష్, మాజీ ఫస్ట్ వార్డ్ మెంబర్ ముత్యాల నాగార్జున రెడ్డి, శ్రీరంగవరం రెడ్డి సంఘం అధ్యక్షుడు సద్ది ప్రకాష్ రెడ్డి, దుబ్బ బాలేష్, ముత్యం గారి నరంగరి, గ్రామస్తులు దాది శంకరయ్య, ఏం మల్లేష్ కొరివి సత్యనారాయణ ఎండి ఆసిఫ్, కుమ్మరి నాగరాజు నవీన్ ముదిరాజ్, వీర్లపల్లి, యాదయ్య గౌడ్, కుమ్మరి అలీల్, దాది వినోద్ కుమార్, నల్లవల్లి సంజీవ తదితరులు పాల్గొన్నారు.

## యశోద హాస్పిటల్ లో ధరూర్ హాస్టల్ విద్యార్థిని పరామర్శించిన మంత్రి అడ్లూరి




జగిత్యాల జిల్లా (ప్రశ్న న్యూస్)యశోద హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న జగిత్యాల జిల్లా ధరూర్ క్యాంపు హాస్టల్ విద్యార్థి హిమేష్ ను షెడ్యూలు కులాల అభివృద్ధి శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ శనివారం పరామర్శించారు. చికిత్స పొందుతున్న హిమేష్ కు అందుతున్న వైద్య సేవలు గురించి మంత్రి అడ్లూరి లక్ష్మణ్ ఆసుపత్రి వైద్యులను వివరాలు అడిగి తెలుసుకున్నారు.హిమేష్ కు మెరుగైన సేవలు అందించాలని, ఎంతటి ఖర్చైనా భరిస్తామని ఈ సందర్భంగా ఆసుపత్రి యశోద హాస్పిటల్స్ డైరెక్టర్ పవన్ కుమార్ గోరుకంటికి మంత్రి లక్ష్మణ్ కుమార్ తెలిపారు. ఇదిలా ఉండగా పిడుగుపాటుతో తీవ్ర గాయాల పాలైన హిమేష్ ను మెరుగైన చికిత్స కోసం మంత్రి ఆదేశంతో సికింద్రాబాద్ లోని యశోద ఆసుపత్రికి తీసుకువచ్చిన విషయం తెలిసిందే. చికిత్స కోసం ఆస్పత్రి కి తీసుకువచ్చిన వెంటనే అత్యవసర చికిత్స నిమిత్తం యాజమాన్యానికి మంత్రి లక్ష్మణ్ కుమార్ 5 లక్షల రూపాయలను మంజూరు చేసిన విషయం తెలిసిందే.జగిత్యాల జిల్లా ధరూర్ క్యాంపు ఎస్సీ హాస్టల్ విద్యార్థి హిమేష్ పిడుగుపాటు ప్రమాదంలో గాయపడటం బాధాకరమని మంత్రి ఆవేదన వ్యక్తం చేశారు. హిమేష్ కు అండగా ఉంటామని, కలత చెందవద్దని హిమేష్ తల్లిదండ్రులకు మంత్రి లక్ష్మణ్ ధైర్యం చెప్పారు. ఎస్సీడిడి అడిషనల్ డైరెక్టర్ సి.శ్రీధర్, కె. రాజ్ కుమార్ జిల్లా షెడ్యూల్డు కులాల అభివృద్ధి అధికారి, హాస్పిటల్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ (సర్వీసెస్) డాక్టర్ గోపికృష్ణ, హైదరాబాద్ డిడి ప్రవీణ్ రెడ్డి, ఏడి శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

# గంజాయి రవాణా కేసులలోని నిందితుడిపై పీడియాక్ట్..!!





### - శివశంకర్ రెడ్డిపై పీడియాక్ట్ నమోదు చేసిన జూలూరుపాడు పోలీసులు..

జూలూరుపాడు (ప్రశ్న న్యూస్) అక్టోబర్ 25నిషేదిత గంజాయిని అక్రమంగా రవాణా చేస్తూ పట్టుబడి జిల్లాలో పలు పోలీస్ స్టేషన్లలో నమోదైన కేసులలో నిందితుడిగా ఉన్న దుగ్గెంపూడి శివశంకర్ రెడ్డి అనే వ్యక్తిపై జూలూరుపాడు పోలీసులు పీడియాక్టును నమోదు చేయడం జరిగింది. జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్ సూచనల మేరకు కొత్తగూడెం డిఎస్పీ రెహమాన్ సలహాలతో జూలూరుపాడు సీఐ శ్రీలక్ష్మి. బూర్గంపాడు మండలం సారపాక, తాళ్లగొమ్మూరుకు చెందిన నిందితుడు శివశంకర్ రెడ్డిపై పీడియాక్ట్ నమోదుకై ఉన్నతాధికారులకు తగిన పత్రాలను సమర్పించారు. అక్రమార్జనే ధ్యేయంగా అలవాటుగా నిషేదిత గంజాయిని అక్రమంగా రవాణా చేస్తున్న నిందితుడు శివశంకర్ రెడ్డిపై బూర్గంపాడు, జూలూరుపాడు మరియు హైదరాబాద్ బాలనగర్ పోలీస్ స్టేషన్ల నందు కేసులు నమోదు చేయడం జరిగింది. తనపై ఉన్న కేసులలో జైలుకు పోయి తిరిగి వచ్చి తీరు మార్చుకోకుండా మరలా గంజాయి రవాణాకు పాల్పడుతున్న నిందితుడిపై పీడి యాక్టును అమలు చేస్తూ 23.10.2025న పోలీస్ ఉన్నతాధికారులు ఉత్తర్వులను జారీ చేయడం జరిగింది.ఉన్నతాధికారుల నుండి పీడియాక్ట్ ఉత్తర్వుల కాపీనీ అందుకున్న జూలూరుపాడు పోలీసులు చర్లపల్లి జైలు అధికారుల సమక్షంలో నిందితుడికి అందజేశారు. గంజాయిని అక్రమంగా రవాణా చేసి నిందితుడు శివశంకర్ రెడ్డి సంపాదించిన ఆస్తులను కూడా గతంలో గౌరవ కోర్టు వారి ఆదేశాలతో జూలూరుపాడు పోలీసులు జప్తు చేయడం జరిగింది. గంజాయి కేసుల్లోని నిందితుడిపై భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పోలీసులు పీడియాక్ట్ ను నమోదు చేయడం జరిగిందని ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్ తెలిపారు. ఇలాంటి నేరస్తుల వలన ఎంతో మంది యువత మత్తుకు బానిసలై తమ అమూల్యమైన భవిష్యత్తును నాశనం చేసుకుంటున్నారని అన్నారు. అందుకే గంజాయి సమూల నిర్మూలన కొరకు జిల్లా పోలీస్ శాఖ తరపున చైతన్యం - డ్రగ్స్ పై యుద్ధం అనే కార్యక్రమాన్ని చేపట్టి అక్రమ రవాణాను అరికట్టడంతో పాటు, జిల్లా ప్రజలకు అవగాహనా కార్యక్రమాలను ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. అలవాటుగా ఇలాంటి అసాంఘీక కార్యకలాపాలకు పాల్పాడే వ్యక్తులను గుర్తించి, వారిపై కూడా పీడియాక్టులను నమోదు చేయనున్నామని తెలియజేసారు. నిందితుడు శివశంకర్ రెడ్డిపై పీడి యాక్ట్ నమోదయ్యేలా కృషి చేసిన కొత్తగూడెం డిఎస్పీ రెహమాన్, జూలూరుపాడు సీఐ శ్రీలక్ష్మి మరియు సిబ్బందిని ఈ సందర్బంగా ఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు.

# నకిలీ మద్యం వ్యాపారులపై ఉక్కు పాదం.సురక్ష యాప్

శ్రీకాళహస్తి(ప్రశ్న న్యూస్)రాష్ట్రంలో నకిలీ మద్యం నిర్మూలన కోసం రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా ఏర్పాటు చేసిన ఏపీ ఎక్సైజ్ సురక్ష యాప్ ను శ్రీకాళహస్తి ఎక్సైజ్ శాఖ అధికారులతో కలిసి ప్రారంభించడం జరిగింది వినియోగదారులకు యాప్ వినియోగంపై అవగాహన కల్పించాము. ప్రజల ఆరోగ్య భద్రత ప్రథమ కర్తవ్యం గా, నకిలీ మద్యం వ్యాపారులపై ఉక్కు పాదం మోపడానికి ఈ యాప్ శక్తివంతమైన సాధనంగా ఉపయోగపడుతుందని స్పష్టం చేశాము. ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి ఎక్సైజ్ శాఖ అధికారులు ఈ యాప్ ను విస్తృతంగా ప్రచారం చేసి ప్రతి ఒక్క వినియోగదారు దీనిని ఉపయోగించుకునేలా చర్యలు తీసుకోవాలని తెలపడం జరిగింది. ప్రజలు కూడా అక్రమ కార్యకలాపాలను అరికట్టడంలో ప్రభుత్వానికి సహకరించాలని కోరడం జరిగింది.కల్తీ మద్యం వ్యవహారం పై వైసీపీ చేస్తున్న చిల్లర రాజకీయాలను శనివారం నాడు శ్రీకాళహస్తి శాసనసభ్యులు బొజ్జల సుధీర్ రెడ్డి ఒక పత్రికా ప్రకటనలో ఖండించారు. మాట్లాడుతూ.రాష్ట్రంలో కల్తీ మద్యంపై ప్రతిపక్షం చేస్తున్న పచ్చి అబద్ధాలు, చిల్లర ఆరోపణలు చూస్తుంటే, గత ఐదేళు గా ప్రజల ప్రాణాలతో ఎలా చెలగాటమాడారో వారికి ఎంతమాత్రం పశ్చాత్తాపం లేదని అర్థమవుతుందని



నిజానికి, రాష్ట్రంలో కల్తీ మద్యం మాఫియాకు మూల కారణం, దానిని వ్యవస్థీకృతం చేసి, పెంచి పోషించింది మరెవరో కాదు గత వైఎస్సార్సీపీ ప్రభుత్వమే.ఇవాళ నిజాలు బయటపడుతుంటే వారి సోషల్ మీడియా రౌడీ గ్యాంగ్ ద్వారా తప్పుడు ప్రచారం చేస్తున్నారని ఆరోపించారు.ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి కల్తీ మద్యం. వైసీపీ ప్రభుత్వం నుంచి వారసత్వ సంపదగా వచ్చింది. ఓ వైపు గంజాయ్,మరోవైపు కల్తీ మద్యంతో రాష్ట్రాన్ని ఛిన్నాభిన్నం చేశారు కల్తీ మద్యాన్ని చట్టబద్ధం చేసి మరీ, గత పాలకులు నేర సామ్రాజ్యం సృష్టించారన్నారు. వైఎస్సార్సీపీ నాయకులు మద్యంపై చేస్తున్న ప్రతి విమర్శ నిజాలను తారుమారు చేసే ప్రయత్నమే తప్ప మరొకటి కాదన్నారు. గత ఐదేళ్లపాటు మద్యం అమ్మకాలను ప్రభుత్వ భాగస్వామ్యం కింద ఉంచి, నాసిరకం బ్రాండ్లను, కల్తీకి దగ్గరగా ఉన్న మద్యాన్ని ప్రజలకు బలవంతంగా అంటగట్టి, వేల కోట్లు దోచుకున్నది గత ప్రభుత్వ పెద్దలేని విమర్శించారు. మద్యం మాఫియాకు వ్యవస్థాగత పునాది వేసిన మీకు నిజాయితీగా పనిచేసే కూటమి ప్రభుత్వంపై విమర్శ చేసే అర్హత లేదన్నారు.

# కోతుల నివారణకు ప్రత్యేక చట్టం చేయాలి

### కోతుల బారినుండి ప్రజలను పంట పొలాలను కాపాడాలి

### సిపిఎం నాయకులు గుండెబోయిన రవిగౌడ్

### సర్వాపూర్ అంబేద్కర్ సెంటర్ లో సిపిఎం ఆధ్వర్యంలో మహా ధర్నా

ములుగు(ప్రశ్న న్యూస్) సర్వాపూర్ లో కోతుల బారినుండి ప్రజలను కాపాడాలని సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో శనివారం నాడు అంబేద్కర్ సెంటర్ లో మహా ధర్నా జరిగింది. ఈ ధర్నా కు ముఖ్య అతిధిగా సిపిఎం పార్టీ ఏజెన్సీ నాయకులుగుండెబోయిన రవిగౌడ్ హాజరై మాట్లాడుతూ సర్వాపూర్ లో కోతుల బేడద త్రివ్రంగా ఉందని ఇప్పటికే 30 మందికి పైగా కోతులు కరిచిన బాధితులు ఉన్నారని



ఆవేదన వ్యక్తం చేశారు. ఉదయం నుండి రాత్రి వరకు ప్రజలు బయటకు వెళ్లలేని పరిస్థితి నేల కొందని అన్నారు. విద్యార్థులు పాఠశాల కు కూడా పోయే పరిస్థితి లేదని అన్నారు. అలాగేరైతులు వేసుకున్న కూరగాయలు పండ్లు దక్కే పరిస్థితి లేదని పంట పొలాలు, మక్కా జొన్న పొలాలు కూడ వదిలి పెట్టడం లేదని చిరు వ్యాపారాలు చేసుకునే వారుకూడా కోతుల వల్ల త్రివ్రంగా నష్టపోతున్నారని రవిగౌడ్ అన్నారు. తక్షణమే పారేస్ట్ రెవిన్యూ పంచాయతీ అధికారులసమన్వయం తో కోతుల నివారణకు చర్యలు తీసుకొని ప్రజలను కాపాడాలని కోరారు. కోతులు కర్చిన బాధితులకు నష్ట పరిహారం చెల్లించాలని అదునాతన వైద్యం అందించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కోతుల నివారణకు కుటుంబ నియంత్రణ వ్యాక్సినేషన్ వేయించాలని అన్నారు. హిమాచల్ ప్రభుత్వం చేసిన విదంగా తెలంగాణ ప్రభుత్వం కూడ కోతుల నివారణకు ప్రత్యేక చట్టం చేసి గ్రామాల నుండి కోతులను పట్టుకొని పోయే విదంగా చూడాలని అ న్నారు. ఇది ఒక సామజిక సమస్య గా గుర్తించి ప్రభుత్వం అధికారులు చెర్యలు ప్రారంభం చేయాలనీ రవిగౌడ్ జిల్లా కలెక్టర్ గారిని కోరారు. ఈ కార్యక్రమం లో సిపిఎం నాయకులు బిక్కినేని కొండల్ రావు. జనగాం కుమారస్వామి. సల్లూరి వెంకటనర్సు. జాజ సమ్మయ్య. అప్పాజీ ఐలయ్య.గుండెబోయిన శ్రీహరి గౌడ్.గుండెబోయిన సాంబయ్య గౌడ్. బాలసాని ఇందిరమ్మ. దన్నూరి విజయనిర్మల స్వరూప బండి అరుణ. నర్సక్క, నరేష్. శ్రీనివాస్ లతో పాటు స్థానిక ప్రజలు భారీగా పాల్గొన్నారు.

# మీడియా ముసుగులో బెదిరింపులు -ఇద్దరు రిపోర్టర్లపై కేసు నమోదు

### ఒకరు ఇప్పటికే రిమాండ్‌లో -మరొకరిని నేడు పోలీసులు అదుపులోకి తీసుకుని రిమాండ్‌కు తరలింపు

### వేములవాడ పట్టణ సర్కిల్ ఇన్స్పెక్టర్ : వీరప్రసాద్



వేములవాడ (ప్రశ్న న్యూస్)రాజన్న సిరిసిల్ల జిల్లా,వేములవాడ పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో మీడియా ముసుగులో బెదిరింపులు, డబ్బు డిమాండ్ చేసిన ఇద్దరు రిపోర్టర్లపై వేములవాడ పట్టణ పోలీసులు కేసు నమోదు చేసి చర్యలు తీసుకున్నారు. ఈ ఘటనలో తొగరి కరుణాకర్ అనే జర్నలిస్టును ఇటీవలే అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించగా, పరారీలో ఉన్న మరో వ్యక్తి నిమ్మశెట్టి రాజును కూడా పట్టణ పోలీసులు అదుపులోకి తీసుకుని శనివారం రిమాండ్‌కు పంపారు. వివరాల్లోకి వెళ్లగా, అర్బన్ మండలం,అగ్రహారం గ్రామానికి చెందిన ఒగ్గు కళాకారుడు బొమ్మెల మహిపాల్ గంగాదేవి, సపుడలమ్మ పూజలు చేస్తూ మూలికల వైద్యం ద్వారా జీవనం సాగిస్తున్నారు. ఈనెల అక్టోబర్ 11న వేములవాడకు చెందిన జర్నలిస్టు తొగరి కరుణాకర్ అనే వ్యక్తి మహిపాల్‌కు ఫోన్ చేసి "వేములవాడకు రాకపోతే నీపై సీసీఎస్ పోలీసులకు ఫిర్యాదు చేస్తా" అంటూ బెదిరించాడు.తర్వాత మహిపాల్ వేములవాడకు వచ్చాక, కరుణాకర్ "నీ గురించి పేపర్‌లో రాస్తా" అంటూ మరోసారి బెదిరించాడు. తర్వాత రోజు కరుణాకర్ మళ్లీ ఫోన్ చేసి, "ఒక వ్యక్తి నీపై ఫిర్యాదు చేశాడు. ఆ వార్తను రాయకుండా ఉండాలంటే నాకు, నా పేపర్‌లో క్రైమ్ రిపోర్టర్‌గా ఉన్న నిమ్మశెట్టి రాజుకి రూ.30,000 ఇవ్వాలి" అంటూ డిమాండ్ చేశాడు.భయంతో మహిపాల్ అక్టోబర్ 14న సాయంత్రం 6:46 గంటలకు ఫోన్‌పే ద్వారా రూ.10,000 చెల్లించాడు. అయినప్పటికీ, మిగిలిన రూ.20,000 ఇవ్వాలని ఇద్దరూ ఒత్తిడి చేయడంతో బాధితుడు వేములవాడ పోలీసులను ఆశ్రయించాడు.ఈ మేరకు పోలీసులు ఇద్దరు జర్నలిస్టులపై కేసు నమోదు చేశారు. కరుణాకర్‌ను అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించగా, పరారీలో ఉన్న నిమ్మశెట్టి రాజును కూడా పట్టుకుని శనివారం రిమాండ్‌కు పంపడం జరిగింది.ఈ సందర్భంగా వేములవాడ పట్టణ ఇన్స్పెక్టర్ వీరప్రసాద్ మాట్లాడుతూ, "మీడియా ముసుగులో బెదిరింపులు, దోపిడీలకు పాల్పడేవారిపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఇలాంటి సంఘటనలు ఎదురైతే బాధితులు వెంటనే పోలీసులను సంప్రదించాలి"అని సూచించారు.

PRAJA PRASHNA
ప్రజాప్రశ్న
RNI : TELTEL/2021/80267
తెలుగు దినపత్రిక
ఆదివారం 26 అక్టోబర్2025

# మలంగి.. మనసాగదండి! వారాంతంలో..





తెలంగాణకు దక్షిణాన ఉన్న నల్లమల అడవులు ఎంతటి అందమైనవో.. ఉత్తరాన విస్తరించిన కెరమెరి కొండలూ అంతే సుందరమైనవి. ఆదిలాబాద్–కుమురం భీం ఆసిఫాబాద్ జిల్లాల్లో విస్తరించిన గిరులు నిండా తరులతో అలరిస్తాయి. ఈ గుట్టల్లో ఓ భాగం మలంగి గిరులు. ఆసిఫాబాద్ జిల్లా జైనూరు మండల పరిధిలో విస్తరించి ఉన్న మలంగి కొండలు.. పచ్చదనంతో, నీటి చెలమలతో వేసవిలోనూ వ'సంతసాన్ని' కలిగిస్తాయి.

మలంగి లోయ గిరిజనుల ఆధ్యాత్మిక కేంద్రం. దశాబ్దాల కిందట పూలాజీ బాబా ఏళ్లకేళ్లు తపస్సు చేసిన ప్రాంతమిది. బాబా సిద్ధి పొందిన ప్రదేశానికి నేటికీ భక్తులు వస్తుంటారు. పట్నాపూర్ నుంచి మలంగి వరకు లోయమార్గంలో సాగే నాలుగు కిలోమీటర్ల ప్రయాణం ఓ అద్భుతం. రెండు గుట్టలు ఎక్కి దిగడంతో కలిగే అలసట.. అక్కడక్కడా తారసపడే జలపాతాలను చూడటంతో మాయం అవుతుంది. అందమైన నాలుగు జలపాతాలు 10 నుంచి 15 అడుగుల ఎత్తు నుంచి దూకుతూ చేసే నాట్యం నయన మనోహరంగా ఉంటుంది. ఈ కొండల నడుమ నేలంతా ఈనిందా అన్నట్టుగా పచ్చని పంటలు కనిపిస్తాయి.కాశీకుండం..లోయలో నడవలేని వాళ్లు రోడ్డు మార్గంలో మలంగి క్షేత్రానికి చేరుకోవచ్చు. దారంతా ఎగుడు దిగుడులతో ఉన్నా.. కొండల మధ్య పాములా వంకర్లు తిరుగుతూ గమ్యానికి దారితీస్తుంది. ఈ మార్గంలోనే పలకరిస్తుంది మలంగి వాగు. మండు వేసవిలోనూ నిండుగా ప్రవహిస్తూ ఆశ్చర్యం కలిగిస్తుంది. వాగుపై ఉన్న మడుగు జలక్రీడలకు వేదికగా నిలుస్తుంది.

అక్కడక్కడా ఉండే ద్వీపాలపై పూలాజీ బాబాకు సంబంధించిన పవిత్ర స్థలాలు దర్శనమిస్తాయి. ఇక్కడికి సమీపంలోనే బాబా ప్రార్థనా మందిరం ఉంటుంది. ఇంకాస్త ముందుకు వెళ్తే పట్నాపూర్ నుంచి వచ్చే కాలినడక మార్గం కలిసే చోటు వస్తుంది. ఇక్కడ వాగు మలుపును గంగా సంగమ స్థలంగా భావిస్తారు గిరిజనులు. సమీపంలో ఉండే కుండాన్ని కాశీకుండంగా భావించి పవిత్ర స్నానాలు ఆచరిస్తారు. తర్పణాలు విడుస్తుంటారు. భక్తితో బాబాను ఆరాధిస్తూనే.. ప్రకృతిలోని ప్రశాంతతను ఆస్వాదిస్తారు. మధురమైన జ్ఞాపకాలతో తిరుగు ప్రయాణం అవుతారు.

పట్నాపూర్ మలంగి క్షేత్రం దర్శించడానికి హైదరాబాద్ నుంచి ఆదిలాబాద్ వెళ్లే మార్గంలో ప్రయాణించి గుడిహత్నూరుకు చేరుకోవాలి. అక్కడి నుంచి ఉట్నూరు (38 కి.మీ) వెళ్లి.. హస్నాపూర్ మీదుగా పట్నాపూర్ (25 కి.మీ.) చేరుకోవచ్చు. బస్సులు, ప్రైవేట్ వాహనాలు అందుబాటులో ఉంటాయి. బాబా ఆశ్రమం నుంచి మలంగి క్షేత్ర పరిసరాలన్నీ చుట్టి రావొచ్చు. బాబా జయంతికి..పూలాజీ బాబా తపస్సు ఆచరించిన ప్రాంతం కావడంతో.. మలంగి లోయను పవిత్రంగా భావిస్తారు గిరిజనులు. మలంగి వాగు ఆవలి ఒడ్డున బాబా తపస్సిద్ధి పొందిన ప్రదేశం ఉంటుంది. ఏటా బాబా జయంతి (ఆగస్టు 30), గురు పౌర్ణమి, మహాశివరాత్రి సందర్భంగా పెద్ద ఎత్తున భక్తులు ఇక్కడికి తరలి వస్తారు.

## కొత్తగా: కునుకులో

# కదలిక లేదిక



దూర ప్రయాణాల్లో కునుకమ్మ ఇట్టే దరి చేరుతుంది. అలా నిద్రలోకి జారుకోగానే.. తల పక్కకు ఒరుగుతుంది.. చప్పున మెలకువ వచ్చేస్తుంది. పోనీ కాసేపు భుజం వాలుద్దామనుకుంటే.. పక్కసీట్లో అపరిచితుడు కన్నెర్ర చేస్తుంటాడు. ఆ సీట్లో స్నేహితుడున్నా.. ఇంట్లోవాళ్లున్నా.. కస్సుబుస్సులు తప్పవు. ప్రయాణం పూర్తయ్యే సరికి చాలీచాలని నిద్రతో తలపట్టేసినట్టు అవుతుంది. ఈ సమస్యకు పరిష్కారం హెడ్‌రెస్ట్ కవర్. కారులో, బస్సులో, విమానంలో దీన్ని వాడుకోవచ్చు. సీటుకు దీనిని అమర్చి అందులో తల దూర్చితే సరి. తల ఏ పక్కకు ఒరిగినా.. పట్టు జారకుండా చేస్తుంది. దీంతో ఏ కదలిక లేకుండా కునుకు తీసేయొచ్చు. కళ్లపై వెలుతురు పడకుండా కవర్ చేసుకోవచ్చు కూడా. ఆన్‌లైన్ మార్కెట్‌లో ఇవి దొరుకుతున్నాయి. ధర రూ.500 నుంచి మొదలవుతోంది.

# సముద్రమట్టం.. సమాన ప్రాంతం



చుట్టూ సముద్రం.. కనుచూపు మేర నీరు.. మేఘాలను తాకే అలలు.. అందమైన ద్వీపం. ఇన్ని ఆనందాల నడుమ కొన్ని అనివార్యాలు కూడా ఉంటాయి. కిరిబటి సముద్ర తీర ప్రాంతంలో ఉన్న ఒక పట్టణం. పసిఫిక్ మహా సముద్రానికి మధ్యలో 33 సముద్ర దీవులు, పగడపు దిబ్బలు కలిగిన అదుతే దీవి.ఆకాశం నుంచి మొదలు నేలపై ఉన్న సముద్రపు నీళ్లు కూడా నీలిరంగు వర?ంలో ఉంటాయి. మధ్యన ఆకుపచ్చ అందాలతో చెట్లు ఏదో పెయింటింగ్ వేసినంత అదుతేంగా దర్శనమిస్తాయి. 2100 నుంచి ఈ ప్రాంతంలో మనుషుల సంచరిస్తున్నాయి. ఇక్కడ ప్రాణుల మనుగడ సాగుతుందని తెలుస్తుంది. సముద్రపు అంచున గోడలా ఉన్న ఈ నగరం సముద్ర అలల తాకిడికి శిథిలావస్థకు చేరుకున్నది. దాంతో అక్కడ నివాసం ఉండే జనాలు వివిధ ప్రాంతాలకు వలస వెళ్లిపోయారు. ఇప్పుడు అక్కడ చూడడానికి ఏమీ లేకున్నా బాగుంటుంది. ప్రకృతి విపత్తుల వల్ల ఆ ప్రాంతం అంతా జలమయం అయి ఛిన్నాభిన్నం అయిపోయింది. అక్కడ ప్రజల శ్రమ ఫలితంగా ఆ ప్రాంతం మళ్లీ పూర్వ స్థితికి వచ్చింది. ప్రపంచంలో సూర్యుణి? మొదట ఇక్కడి వాళ్లు మాత్రమే చూడగలరు. కిరిబటి ప్రపంచంలోనే ఒక వింతైన సముద్ర దీవి. ఇప్పుడా ప్రాంతం అంతా టువాలుగా మారిపోయింది. అక్కడి ప్రభుత్వం ప్రజలకు ధైర్యాన్నిస్తూ పర్యాటకాన్ని, ఉపాధిని పెంచుతున్నది. న్యూజిలాండ్, ఆస్ట్రేలియా వంటి దేశాలతో కలిసి ఉద్యోగ అవకాశాలు కల్పిస్తున్నది. ఇవన్నీ పక్కన పెడితే ఈ ప్రాంతం సముద్ర మట్టానికి సమానంగా ఉంటుంది.



# నూటొక్క సొరంగాల అద్భుతం


ఒకవైపు నల్లమల కొండల అందాలు.. ఇంకోవైపు ఆహ్లాదకరమైన వాతావరణం. ఈ పైపై అందాలను సవాలు చేస్తూ వెలిసిన భారీ బిలం. అందులోనే ఆలయాలు. అందులోనే కోనేరులు. అంతుచిక్కని రహస్యాలు. గుంటూరు జిల్లా పిడుగురాళ్ల సమీపంలో ఉన్న గుత్తికొండ బిలం విశేషాలివి.గుత్తికొండ బిలం ప్రకృతి అదుతేం. 101 సొరంగాలతో ఉంటుంది. ఇవి యుగాల కిందట ఏర్పడినవని చెబుతారు. వీటిలో నూటొక్క కొలనులు ఉన్నాయంటారు. గుర్తించినవి మాత్రం ఆరేడే! చీకటి గుహలో ఉన్నా.. కొలనుల్లోని నీరు స్వఛ్ఛరేగా ఉండటం విశేషం. కొలను అడుగు భాగం కనిపించేంత పారదర్శకంగా నీళ్లుంటాయి. చీకటి మల్లయ్య స్వామి గుడి బిలంలోనే ఉంటుంది. కొలనులో స్నానం ఆచరించి మల్లయ్యస్వామిని దర్శించుకుంటారు భక్తులు. ఆధ్యాత్మిక యాత్ర మాత్రమే కాదు ఇది. విచిత్రమైన బిలం.. అందులో సొరంగాలు.. పర్యాటకులను ఆశ్చర్యపరుస్తాయి. కొన్ని సొరంగాలు శ్రీశైలం, అమరావతి, తిరుపతి, అహోబిలం, చేజర్లకు దారితీస్తాయని చెబుతారు. శాలివాహన రాజుల కాలంలో గుత్తికొండ బిలం బాగా వెలుగులోకి వచ్చింది. ఈ క్షేత్రాన్ని దక్షిణకాశీగా పిలిచేవారు. కొండపై అమ్మవారి ఆలయంతో పాటు భరతమాత గుడి ఉంది. పల్నాటి యుద్ధం తర్వాత బ్రహ్మనాయుడు ఈ బిలంలోనే తపస్సు చేసి దేవుడిలో ఐక్యమయ్యాడని స్థానిక కథనం. బిలంలోని ఓ సొరంగానికి బ్రహ్మనాయుడి పేరు పెట్టారు. ఆషాఢ మాసంలో వచ్చే తొలి ఏకాదశి, శివరాత్రి సందరరేగా గుత్తికొండకు భక్తులు భారీగా తరలి వస్తారు.

చేరుకునేదిలా..

గుంటూరు నుంచి పిడుగురాళ్లకు వెళ్లాలి. అక్కడి నుంచి జానపాడు, జూలకల్లు మీదుగా గుత్తికొండ బిలం (20 కి.మీ.) చేరుకోవాలి.

# పశ్చిమ కనుమల్లో ఆకుపచ్చ స్వర్గం

అడవి.. మానవ మూలాల్ని మరిచి పోకుండా దాచుకున్న మార్మిక ప్రపంచం. అందు లోకి అడుగు పెడితే.. మానవుల నుంచి మనుషులుగా మారాక.. మరిచిపోయిన ఆ ఆదిమ బంధం మళ్లీ గుర్తుకొస్తుంది. కేరళలోని వయనాడ్‌లో నాలుగు రోజులు అరణ్యవాసం చేస్తే.. ఆ అద్భుత అనుభవం మన సొంతమవుతుంది. అడవుల్లోని ఆకుపచ్చ పరవశం, ప్రకృతి సౌందర్యం, జల గలగలలు, పక్షుల కిలకిలలు.. మలబార్ రుచులు.. మైమరపిస్తాయి. పర్యాటక ప్రియుల కోసం.. వయనాడ్ టూరిజం ఆర్గనైజేషన్ ఏటా మాన్‌సూన్ కార్నివాల్ స్ప్లాష్‌ను నిర్వహిస్తోంది. 'ఆంధ్రజ్యోతి'తో పాటు పలు పత్రికల ప్రతినిధులను అందుకు ఆహ్వానించింది. ఈ బృందం వయనాడ్ ప్రాంతంలోని పలు పర్యాటక ప్రదేశాలను తిలకించింది.. నగరంలో బతుకుతుంటే అడవిలో బతుకుతున్నట్లే ఉంటుంది. అదే, నిజమైన అడవిలోకి వెళితే మనలోకి మనం ప్రయాణించిన అనుభూతి కలుగుతుంది. రెండు చోట్లా మనిషి ఏకాకే..! కిక్కిరిసిన జనారణ్యంలోని ఒంటరితనానికీ, ఆకుపచ్చ అరణ్యంలోని ఏకాంతానికీ – బతకడానికీ, జీవించడానికీ ఉన్నంత వ్యత్యాసం కనిపిస్తుంది. ఒకటి.. మనల్ని మనకు కాకుండా చేస్తే, మరొకటి.. మనల్ని మనకు మళ్లీ తిరిగి అప్పగిస్తుంది. అడవి.. ఒక అరోమా థెరపీ! మానసిక ఒత్తిళ్లను కడిగేసి.. కొత్త జీవశక్తిని నింపే ప్రకృతి చికిత్స. ఉత్తర కేరళలోని పశ్చిమ కనుమల్లో పరుచుకున్న ఆకుపచ్చ స్వర్గం 'వయనాడ్' అడవుల్లో విహరించినప్పుడు కలిగిన మధురానుభూతి ఇది. తిరువనంతపురం, అలప్పీ, కొట్టాయం, ఎర్నాకుళం వంటి దక్షిణ కేరళ ప్రాంతాలకు తెలుగువాళ్లు ఎక్కువగా వెళుతుంటారు కానీ, ఉత్తర కేరళను తక్కువ మందే సందర్శిస్తుంటారు. కర్ణాటక, తమిళనాడులకు దగ్గరగా ఉంటుంది కాబట్టి.. ఆ రాష్ట్రాలకు పర్యాటకుల తాకిడి ఎక్కువ. వయనాడ్, కోజికోడ్, మలప్పురం వంటివన్నీ ఉత్తర భాగంలోని పర్యటక ప్రదేశాలు. వీటిలో వయనాడ్ ఎంతో ప్రత్యేకమైనది. ఎటుచూసినా దట్టమైన అడవులు, కొండలు, లోయలు, నదులు, జలపాతాలు, వన్యప్రాణులు, కాఫీ, తేయాకు, మసాలా దినుసుల తోటలు, వక్క చెట్లు, ఆయుర్వేద పంచకర్మ చికిత్స కేంద్రాలు, విలాసవంతమైన రిసార్టులు.. కనువిందు చేస్తాయి. కోజికోడ్ నుంచి 76 కి.మీ. వెళితే.. ఈ ప్రాంతం వస్తుంది. కాలికట్ ఎయిర్‌పోర్టు నుంచి మూడున్నర గంటలు ప్రయాణిస్తే.. ఇక్కడికి చేరుకోవచ్చు. వయనాడ్ పర్వతాలు తమిళనాడులోని మధుమలై, కర్ణాటకలోని బందీపూర్‌ల మీదుగా విస్తరించాయి. మైసూర్, కూర్గ్, ఊటి, బెంగళూరులకు వెళ్లినప్పుడు.. వయనాడ్‌ను సందర్శించవచ్చు.



**యడక్కల్ కేవ్..** ప్రపంచ వారసత్వ సంపదల్లో ఒకటి. వయనాడ్ జిల్లాలోని కల్‌పెట్టా నుంచి పాతిక కిలోమీటర్ల దూరం. సముద్ర మట్టానికి 1200 మీటర్ల ఎత్తులో ఉంటుందీ గుహ. కొండ మీద నాలుగు పెద్ద గుండ్లతో గూడులా ఏర్పడిన ప్రకృతి మాయాజాలం. క్రీ.పూ.ఆరువేల ఏళ్ల క్రితం గిరిజనులకు ఆవాసంగా ఉండేదని చరిత్రకారులు చెబుతున్నారు. గుహ లోపలున్న రాళ్లపై చెక్కిన కుడ్యచిత్రాలు ఇప్పటికీ చెక్కుచెదరలేదు. జంతువులు, పక్షులు, చక్రాల బండ్లు, అంకెలు, అక్షరాలను రాళ్లపై పొదిగారు. తలపై కిరీటం పెట్టుకున్న ఆదివాసీ నాయకుడి చిత్రం ఉంది. ఈ గుహను 1890లో మలబార్ జిల్లాలో పనిచేసిన పోలీసు అధికారి ఎఫ్.ఫాసెట్ కనుక్కున్నారు. అప్పట్లో ఆయన ఇండియన్ యాంటిక్వరీ అనే జర్నల్‌లో పరిశోధనాత్మక కథనం రాయడంతో వెలుగులోకి వచ్చింది. పర్వతారోహకులు, చరిత్ర ఔత్సాహికులకు ఎంతో నచ్చే ప్రదేశం ఇది. అయితే గుహపైకి చేరుకోవాలంటే కాస్త ప్రయాస పడాలి. గుహపైకి వెళ్లిన తరువాత కింద కనిపించే కొండలు, పచ్చదనం మన అలసటను మాయం చేస్తాయి.

**వైతిరి..** ఇదొక పట్టణం. కొండలు, అడవులు, జలపాతాలు, రిసార్టులకు పెట్టింది పేరు. వైతిరి నుంచి మూడు కిలోమీటర్లు వెళితే.. పోకొట్ అనే నాచురల్ లేక్‌కు చేరుకోవచ్చు. ప్రశాంతమైన వాతావరణం ఉంటుందిక్కడ. బోటు ఎక్కి సరస్సులో విహరించవచ్చు. సమీపంలోని ఆక్వేరియంలో రకరకాల చేపలు చూడ ముచ్చటగా ఉంటాయి. పిల్లలు ఆడుకోవడానికి ప్రత్యేక పార్క్ కూడా ఉంది. ఇక్కడి నుంచి సోచిపారా జలపాతానికీ చేరుకోవచ్చు. వైతిరి విలేజ్ స్టార్ హెూటల్‌లో విడిది చేస్తే.. చుట్టుపక్కలున్న ప్రదేశాలన్నీ చుట్టేయొచ్చు. మూడు కిలోమీటర్ల నుంచి వంద కిలోమీటర్ల పరిధిలో కనీసం ఇరవై పర్యటక ప్రదేశాలను చూడొచ్చు. వైతిరి పట్టణం వయనాడ్ పర్యటనకు కేంద్రబిందువు.

**బాణాసుర డ్యామ్...** వయనాడ్ జిల్లాలోని కల్‌పెట్టాకు 21 కి.మీ. దూరంలోని బాణాసుర డ్యామ్‌కు అనేక ప్రత్యేకతలు ఉన్నాయి. దీన్ని 1979లో కబినీ నది మీద నిర్మించారు. కేరళను పాలించిన మహాబలి కొడుకు బాణాసుర పేరునే డ్యామ్‌కు పెట్టారు. పచ్చని కొండల మధ్యన చీలిన పాయల్లో ఒదిగి ఉంటుందీ డ్యామ్. మట్టితో కట్టిన అతి పెద్ద డ్యామ్ ఇదే. ఆసియాలో రెండోది. డ్యామ్‌ను తిలకించిన తరువాత శ్రీ అయ్యప్ప మందిర్, శ్రీ నాథ్ మందిర్, నిరూర్ శివ మందిర్ వంటి ఆలయాలను దర్శించవచ్చు. కల్‌పెట్టా మీదుగా వెళ్లే వాళ్లు.. ఎనిమిది కిలోమీటర్ల దూరంలోని చెంబ్రాపీక్‌కు కూడా వెళ్లొచ్చు. మెప్పడి పట్టణం నుంచి వెళితే చాలా దగ్గర. వయనాడ్ జిల్లాలోనే అత్యంత ఎత్తయిన ప్రదేశం చెంబ్రా. సముద్ర మట్టానికి సుమారు 2,100 మీటర్ల ఎత్తులో ఉంటుంది. పర్వతారోహకులు ఉత్సాహంతో వస్తుంటారిక్కడికి. మెప్పడికి సమీపంలోని మరొక పర్యాటక ప్రదేశం.. సోచిపార జలపాతం. మూడు పాయలుగా అలరించే జలపాతం పర్యాటక అనుభూతిని రెట్టింపు చేస్తుంది.

PRAJA PRASHNA
ప్రజాప్రశ్న
RNI : TELTEL/2021/80267 తెలుగు దినపత్రిక
ఆదివారం 26 అక్టోబర్2025

# 26 ఏళ్ల జాన్వీ రహస్యాలు డీకోడెడ్



జాన్వీ కపూర్ వయస్సు కేవలం పది చిత్రాలే కావచ్చు.. కానీ ప్రతిభావంతురాలైన నటి అని ఇప్పటికే ప్రూవ్ అయింది. గుంజన్ సక్సేనా: ది కార్గిల్ గర్ల్, ఘోస్ట్ స్టోరీస్, మిలీ, బవాల్, మిస్టర్ అండ్ మిసెస్ మహి చిత్రాలతో తానేంటో నిరూపించింది. కేవలం 26 ఏళ్లకే జాన్వీ అద్భుతమైన సూపర్‌స్టార్‌డమ్‌కి చేరుకుంది. ప్రస్తుతం జెన్-జెడ్ హీరోయిన్ గా బాలీవుడ్ ని ఏల్తోంది. ఇంతలోనే టాలీవుడ్ లో ఎన్టీఆర్ సరసన దేవర చిత్రంతో అడుగుపెడుతోంది. జాన్వీకి అద్భుతమైన లైనప్ ఉంది. సినిమాలు-నటనను పక్కన పెడితే, కపూర్ గాళ్ సహజమైన ఆకర్షణ .. పక్కింటి అమ్మాయి లుక్స్ తనకు సోషల్ మీడియాలో భారీ ఫాలోయింగ్‌ను సంపాదించిపెట్టాయి. కపూర్ గాళ్ ఇన్‌స్టాగ్రామ్ ఖాతా అభిమానులకు తన వ్యక్తిగత జీవితంలోని చాలా సంగతులను రివీల్ చేస్తోంది. అయినా ఇంకా జాన్వీ గురించి అంతగా తెలియనివి చాలా ఉన్నాయి. కుర్రబ్యూటీ డ్రీమీ వెడ్డింగ్ నుండి తనకు ఇష్టమైన వ్యాపకాలు.. డేటింగ్ గురించి జాన్వీ కపూర్ గురించి ఎవరికీ తెలియని కొన్ని వాస్తవాలు ఉన్నాయి. ఊర్ఫీని అరెస్ట్ చేసి లోనేసిన పోలీస్ జాన్వీ కపూర్ ఆ పేరెలా వచ్చింది? శ్రీదేవి - అనిల్ కపూర్ నటించిన బోనీ కపూర్ నిర్మించిన 'జుదాయి' చిత్రం జాన్వీ కపూర్ పుట్టకముందే ఫిబ్రవరి 1997లో విడుదలైంది. ఒక మీడియా కథనం ప్రకారం, శ్రీదేవి- బోనీ కపూర్ ఈ చిత్రంలో ఊర్మిళ మటోండ్కర్ పాత్ర పేరు జాన్వి. ఆ పేరును ఇద్దరూ ఇష్టపడ్డారు. వారి మొదటి బిడ్డకు అదే పేరు పెట్టారు. డాక్టర్ కావాలని కలలు: కపూర్ గాళ్ ఒకసారి పాపులర్ మీడియాకి ఇచ్చిన ఇంటర్వ్యూలో తాను చిత్ర పరిశ్రమలో చేరడానికి తన ఆసక్తిని వ్యక్తం చేసినప్పుడు తన మామ్ శ్రీదేవి తన కుమార్తె కెరీర్‌ను వేరొక రకంగా ఊహించుకున్నారని తెలిపారు. నేను చిన్నతనంలో ఉన్నప్పుడు.. డాక్టర్ కావాలని అమ్మ నిజంగా కోరుకుంది" అని 26 ఏళ్ల జాన్వీ చెప్పింది. నాకేం తెలియదు.. నేను ఇప్పుడు ఇలా ఉన్నాను..నన్ను క్షమించండి అమ్మ,.. కానీ నాకు డాక్టర్ కావడానికి అవసరమయ్యే మేధస్సు లేదు! అని అంది. శ్రీదేవికి తమ కూతురు బాలీవుడ్‌లో చేరాలనే ఆలోచనను సులభతరం చేసింది ఆమె తండ్రి బోనీ కపూర్ అని కూడా కపూర్ గాళ్ వెల్లడించారు. జక్కన్న హీరోలు కేవలం మనోళ్లేనా? భాగస్వామి లక్షణాలు ఇవే%ౌా% తన భవిష్యత్ భాగస్వామిలో జాన్వీ కోరుకునే లక్షణాల జాబితా సుదీర్ఘంగా ఉంది. ఆమె ఒకసారి వోగ్ ఇండియాకు ఈ విషయాలను చెప్పింది. "నాకు కాబోయేవాడు నిజంగా ప్రతిభావంతుడు అయి ఉండాలి. చేసే పనులపై మక్కువ కలిగినవాడై ఉండాలి. నేను ఉత్సాహంగా ఉండాలి.. అతడి నుండి ఏదైనా నేర్చుకోవాలి. హాస్యచతురత కూడా చాలా ముఖ్యం. వాస్తవానికి అతడు నాతోడుగా నిరంతరం దృష్టిసారించేవాడు అయి ఉండాలి! డ్రీమ్ వెడ్డింగ్ ఇలా ఉండాలి: ఆ సబ్బు యాడ్ పాప్ ఇప్పుడు హాట్ బాంబ్ అదే వోగ్ ఇంటర్వ్యూలో కపూర్ గాళ్ తన భవిష్యత్ వివాహానికి తిరుపతి తన డ్రీమ్ డెస్టినేషన్ అని కూడా అంది. నాకు నిజమైన సన్నిహితమైన దగ్గరగా ఉండే వెన్యూ కావాలని కోరుకుంటున్నాను. నాకు పెద్దగా ఫాన్సీగా ఏమీ అవసరం లేదు! అని జాన్వీ తెలిపింది. నా పెళ్లి నిజంగా సంప్రదాయబద్ధంగా జరుగుతుందని .. తిరుపతిలో జరుగుతుందని నాకు ఇప్పటికే తెలుసు. నేను కంజీవరం జరీ చీరను ధరించబోతున్నాను .. వివాహం తర్వాత నేను ఇష్టపడే అన్ని దక్షిణ భారతీయ వంటకాలతో పూర్తి దావత్ జరగబోతోంది. . ఇడ్లీ, సాంబార్, పెరుగు అన్నం ఖీర్ ఇవే నా పెళ్లి మెనూ.. అని కూడా సరదాగా మాట్లాడేసింది.

# సఫారీ డిజైన్‌లో కపూర్ బ్యూటీ సెగలు!



బాలీవుడ్ లో ఎంత మంది సీనియర్ భామలున్నా కరీనా కపూర్ మాత్రం సంథింగ్ స్పెషల్. 43 ప్లస్ లోనూ 25 బ్యూటీలా సెగలు పెట్టించడం కరీనాకే చెల్లింది. వయసు ముదురుతోన్న కొద్ద అందం అంతకంతకు రెట్టింపు అవుతుందో తప్ప! తరుగుతోన్న సందర్భం ఎక్కడా కనిపించలేదు. ఇప్పటికే కరీనా ఇద్దరు పిల్లలకు తల్లైంది? కానీ బ్యూటీ విషయంలో ఇసుమొత్తు కూడా మార్పు కూడా రాలేదు. అదే ఫిట్ నెస్ మెయింటెన్ చేస్తూ నవనాయికలకు గట్టిపోటీనిస్తుంది. కరీనా మంచి ఫిట్ నెస్ ఫ్రీక్ కావడంతోనే ఇదంతా సాధ్యమైంది. తాజాగా కపూర్ బ్యూటీ స్టైలిష్ లుక్ ఒకటి ఇన్ స్టాలో చక్కెర్లు కొడుతుం ది. అందులో కరీనా షోల్డర్ లెస్ సపారీ తరహా డిజైన్ దుస్తుల్లో కనిపిస్తుంది. అమ్మడు అందంగా ముస్తాబై చైర్ లో కూర్చుని వివిధ భంగిమల్లో కెమెరాకి ఫోజులిచ్చింది. ఊర్ఫీని అరెస్ట్ చేసి లోనేసిన పోలీస్ క్యాట్ లుకింగ్ స్టైల్ కి ఎవరైనా పడాల్సిందే అన్నట్లు గా అలా ఓ భంగిమలో ఇచ్చిన ఫోజు సంథింగ్ స్పెషల్ గా ఫోకస్ అవుతుంది. ఇక కరీనా స్టైల్ క్లీవేజ్ ఏమాత్రం తగ్గలేదు. తనదైన మార్క్ ఎలివేషన్ తో ఆకట్టుకుం టుంది. ఇది ఓ రెస్టారెంట్ లో క్యాప్చర్ చేసిన పిక్ . ప్రస్తుతం ఈ ఫోటో నెట్టింట వైరల్ గా మారింది. అభిమానులు తమదైన శైలిలో కామెంట్లు పోస్ట్ చేస్తున్నారు. కరీనా సినిమాల సంగతి చూస్తే అమ్మడికి ఉడ్తా పంజాబ్ వీర్ ది వెడ్డింగ్ తర్వాత సరైన సక్సెస్ పడినట్లు కనిపించలేదు. భారీ అంచనాలమధ్య రిలీజ్ అయిన సినిమాలన్నీ డిజాస్టర్ల జాబితాలో చేరుతున్నాయి. ఆ రెండు విజయాల తర్వాత చేసిన నాలుగు సినిమాలు ఒకే రకమైన ఫలితాలు సాధించాయి. ఇటీవల రిలీజ్ అయిన ది బకింగ్ హమ్ మర్డర్స్‌కూడా అంచనాలు అందుకోలేదు. ఈ చిత్రానికి నిర్మాతగానూ వ్యహరిం చింది. ప్రస్తుతం దిక్రూ సింగం ఎగైన్ చిత్రాల్లో నటిస్తోంది.



# టాప్-7 నటవారసుల తెరంగేట్రం!



యుగయుగాల నుండి నటవారసుల సినీఆరంగేట్రం చూస్తున్నదే. స్టార్‌కిడ్స్ కి సినిమా ఎల్లప్పుడూ మొదటి బలం. వెండితెర'పై వెలిగిపోవాలని దేశవ్యాప్తంగా వర్ధమాన తారల మిలియన్ డాలర్ కల. కానీ సినీపరిశ్రమల్లో విధి వెండి చెంచాతో పుట్టిన వారికి అనుకూలం. ఇప్పటికిప్పుడు బాలీవుడ్ లో ఏకంగా ఏడుగురు నటవారసులు వెండితెరకు పరిచయం అవుతుండడం వేడి పెంచుతోంది.

మూవీ ఇండస్ట్రీలో డెబ్యూ నటులుగా అడుగుపెడుతున్న స్టార్‌కిడ్స్ జాబితాను పరిశీలిస్తే తెలిసిన సంగతులివి. ఊర్ఫీని అరెస్ట్ చేసి లోనేసిన పోలీస్

1) సుహానా ఖాన్: సూపర్ స్టార్ కింగ్ ఖాన్ కుమార్తె సుహానా ఖాన్ జోయా అక్తర్ దర్శకత్వం వహించిన చిత్రం 'ది ఆర్చీస్తో' బాలీవుడ్‌లోకి అడుగుపెట్టనుంది. సుహానా ఎప్పుడూ నటిగా మారేందుకు ప్రేరణ పొందింది. లండన్ ఆధారిత కళాశాలలో ఫిల్మ్ మేకింగ్ విద్యను కూడా అభ్యసించింది.

2) అగస్త్య నంద: బిగ్ బి (అమితాబ్ బచ్చన్) మనవడు అగస్త్య నంద కూడా తన 1వ నెట్‌ఫ్లిక్స్ విడుదల 'ది ఆర్చీస్'కోసంఆసక్తిగా ఉన్నాడు.డిసెంబర్7న ఈ సినిమా విడుదల కానుంది. జక్కన్న హీరోలు కేవలం మనోళ్లేనా?

3) ఖుషీ కపూర్: ఐకానిక్ స్టార్ శ్రీదేవి -ప్రముఖ నిర్మాత బోనీ కపూర్ కుమార్తె 'ఖుషీ కపూర్' కూడా ఇతర స్టార్‌కిడ్‌ల మాదిరిగానే 'ది ఆర్చీస్'లో మొదటిసారిగా నటిస్తున్నారు.

సోదరి ద్వయం జాన్వీ-ఖుషి ఇద్దరినీ కలిపి త్వరలో తెరపై చూడాలని నెటిజన్లు కోరుకుంటున్నారు.

4) అలీజ్ అగ్నిహోత్రి: భాయిజాన్ సల్మాన్ ఖాన్ మేనకోడలు -అలిజే అగ్నిహోత్రి. ఈ నవంబర్ 24న విడుదల కానున్న జాతీయ అవార్డు-విజేత దర్శకుడు సౌమేంద్ర పాధి 'ఫారీ'లో తన ప్రతిభను ప్రదర్శిస్తుంది. ఆ సబ్బు యాడ్ పాప్ ఇప్పుడు హాట్ బాంబ్

5) జునైద్ ఖాన్: మిస్టర్ పర్ఫెక్షనిస్ట్ అమీర్ ఖాన్ కుమారుడు 'జునైద్ ఖాన్' యష్ రాజ్ ఫిల్మ్స్' ప్రామిసింగ్ ప్రాజెక్ట్- 'మహారాజా'లో నటించనున్నాడు. తన తొలి చిత్ర అరంగేట్రం పరిశ్రమలో అమీర్ కుటుంబం మనుగడగా అతడు భావిస్తున్నాడు.

6) షానాయ కపూర్: ఆల్ రౌండర్ కపూర్ క్లాన్ సభ్యుడు సంజయ్ కపూర్ కుమార్తె 'షనాయ కపూర్'. 2024లో విడుదల కానున్న సౌత్ సూపర్‌స్టార్ మోహన్‌లాల్ అత్యంత ప్రతిష్ఠాత్మక చిత్రం 'వృషభ'లో కథానాయికగా నటించనుంది.

7) ఇబ్రహీం అలీ ఖాన్: సైఫ్ అలీఖాన్ పెద్ద కుమారుడు 'ఇబ్రహీం అలీఖాన్' మెగా బ్యానర్లు- ధర్మ ప్రొడక్షన్స్ , మడాక్ ఫిల్మ్స్ వేర్వేరుగా నిర్మించిన రెండు సినిమాలు చిత్రీకరణలో ఉన్నాయి. అతడు తనదైన లుక్స్ -స్టైల్ కోటియన్స్ కారణంగా బాలీవుడ్‌లోని అతి పిన్న వయస్కుడైనవాడిగా అందరికీ అభిమానం.

# వైద్యుడు మందలించినా.. గాయంతోనే షూటింగ్!



వైద్యుడు మందలించినా.. గాయంతోనే షూటింగ్! ఈ ఏడాది ప్రారంభంలో రష్మిక మందన్న కాలికి కట్టు కట్టించుకుని కుంటుతూ సినిమాల ప్రమోషన్స్ కి హాజరైన సంగతి తెలిసిందే. %దీఎ: ాఅఝుయఅ ఖశీత్ష్ఠుఎ ఎ 25 ాష్ 2025 7:00 ాచీ ాష్ట్రుతీవ%: ఈ ఏడాది ప్రారంభంలో రష్మిక మందన్న కాలికి కట్టు కట్టించుకుని కుంటుతూ సినిమాల ప్రమోషన్స్ కి హాజరైన సంగతి తెలిసిందే. జిమ్ లో కాలికి గాయం అవ్వడంతో రష్మిక నడవలేని పరిస్థితి తలెత్తింది. అయినా తన ఇబ్బందిని పక్కన పెట్టి సినిమా ప్రయోజనం కోసం ప్రచార కార్యక్రమాల్లో పాల్గొంది రష్మిక. తన వల్ల సినిమా విడుదలకు ఎలాంటి ఆటంకం కలగకూడదని భావించి రష్మిక చాలా హార్డ్ వర్క్ చేసింది. ఓవైపు కుంటుతూనే థామలో సాంగ్ షూట్ కూడా పూర్తి చేసింది రష్మిక. 30 రోజుల పాటు ప్రచార కార్యక్రమాల్లో క్షణం తీరిక లేకుండా గడిపేసింది. ఆ సమయంలో కాలి నొప్పి విపరీతంగా భాధించింది. అయినా ఆ బాధను దిగమింగుకుని మరీ చావా ప్రమోషన్స లో పాల్గొన్నానని రష్మిక వెల్లడించింది. అయితే ఎలాంటి శ్రమను అయినా థియేటర్లలో జనాదరణ చూశాక మర్చిపోతానని కూడా రష్మిక పేర్కొంది. అయితే రెస్ట్ లెస్ గా గాయంతో తిరిగేస్తున్నందున డాక్టర్ గారికి అది తెలిసి మందలించారని కూడా వెల్లడించింది. %ూశ్రీంశీ =ఘుఽ% - స్పెయిన్ లో మిల్కీ బ్యూటీ కష్టాలు.. ఎక్కడున్నా.. అది మాత్రం తప్పనంటూ! ప్రస్తుతం థామ నుంచి %-%తేరే మురి నా హుయే!%-% అంటూ సాగే వీడియో పాటను రిలీజ్ చేయగా, రష్మిక అద్భుత నృత్యానికి ప్రశంసలు కురుస్తున్నాయి. నెటిజనుల ప్రశంసలకు రష్మిక కూడా ఉబ్బితబ్బిబ్బవుతోంది. ఆయుష్మాన్ ఖురానా- రష్మిక ప్రధాన పాత్రల్లో నటించిన థామ ఇటీవల విడుదలై 75 కోట్లు వసూలు చేసింది. ఈ ఫ్రాంఛైజీలో థామ 2 ఉంటుందని మేకర్స్ వెల్లడించారు. పుష్ప ఫ్రాంఛైజీ చిత్రాలతో అలరించిన రష్మిక మందన్న యానిమల్ చిత్రంతో మరో బ్లాక్ బస్టర్ అందుకుంది. తదుపరి థామ లాంటి ప్రయోగాత్మక చిత్రంలో నటించింది. మునుముందు బాలీవుడ్ లో పలు క్రేజీ ప్రాజెక్టుల్లో రష్మిక మందన్న మెరవనుంది. కాక్ టైల్ 2లోను రష్మిక నటిస్తోంది.

PRAJA PRASHNA
ప్రజాప్రశ్న
RNI : TELTEL/2021/80267 తెలుగు దినపత్రిక
ఆదివారం 26 అక్టోబర్ 2025

# ఫ్లాట్ అవ్వాల్సిందే!






కొన్ని దుస్తులు, ఇంకొన్ని ఆభరణాలు, మరికొన్ని యాక్సెసరీస్.. చూడగానే ఫ్లాట్ అయిపోతాం. మనవే అనిపించుకునేదాకా కుదుటపడదు మనసు. కానీ ఎప్పుడూ మనమే ఫ్లాట్ అవ్వడం కాదు, మనకోసం ఫ్లాట్ అయిపోయే నగలూ ఉన్నాయి. అవే.. 'ఫ్లాట్ చెయిన్ నెక్లెస్'లు. విభిన్న పెండెంట్లు, రకరకాల డిజైన్లతో తయారవుతున్నాయీ కంఠాభరణాలు అందంగా ఉండటం, విభిన్నంగా కనిపించడం%ా% కొత్త నగకు ఉండాల్సిన ముఖ్య లక్షణాలు. ఈ రెండూ ఉంటేనే మహిళాబోర్డు పరీక్షలో మంచి మార్కులు పడతాయి ఆభరణానికి. అప్పుడే వాటి కరిక్యులమ్ వీటాకి బలం కూడా. మలి రౌండ్‌లో నెగ్గుకొచ్చి మార్కెట్ జోరును అందుకునే అవకాశమూ వాటికే. అచ్చంగా ఆ అర్హతలన్నీ ఉన్నాయి ఫ్లాట్ మెష్ చెయిన్ నెక్లెస్‌లకు. మెడను అలంకరించే గొలుసు పల్చగా, వెడల్పుగా ఉండటం ఇందులోని ప్రత్యేకత. అంటే సాధారణంగా మనం చూసే గొలుసుల్లా గుండ్రం గానో, డిజైన్లతో ఉబ్బెత్తుగానో కాకుండా.. చదరంగా ఉండటం వల్ల ఇవి ఫ్లాట్ నెక్లెస్‌లు అయ్యాయన్నమాట. పై మెడకు పెట్టుకునేలా చోకర్ తరహాతో పాటు, ఇంకాస్త కిందికి ధరించే నెక్లెస్‌లా కూడా రూపొందుతున్నాయి. సాదా చెయిన్‌కు పెద్ద పెండెంట్%ా% దానికి సరిపోయే జుంకాలతో వచ్చేవి కొన్నయితే, గొలుసు మీద మామిడి పిందెలు, పువ్వుల్లాంటి బంగారు మోటిఫ్స్‌తో వచ్చేవి మరికొన్ని. లాకెట్లలో సంప్రదాయ డిజైన్లలో కనిపించే నెమళ్లు, లక్ష్మీదేవి రూపుల్లాంటివీ ఉంటున్నాయి. బంగారంలో వజ్రాలు, రత్నాలు, ముత్యాలు పొదిగి చూడముచ్చటైన డిజైన్లలో దొరుకుతున్నాయి కూడా. చెయిన్ వెనుక హుక్ పెట్టుకునే భాగంలో డిజైన్లు వచ్చేలా ప్రత్యేకంగానూ తయారు చేస్తున్నారు. ఫ్లాట్ నెక్లెస్ మిమ్మల్నీ ఫ్లాట్ చేసిందా?

# ఆరు గజాల అనుబంధం.. 6 యార్డ్స్ ప్లస్







కంచి పట్టు కట్టుకుంటే, పట్టుపురుగు జన్మ ధన్యం అవుతుంది. పోచంపల్లి చుడితే నూలుపోగుకు ప్రాణం లేచొస్తుంది. చందేరీలో అయితే చంద్రబింబమే. ఉప్పాడ కట్టుబడికి కుర్రకారు గుండెదడ పెరగడం ఖాయం. షిఫాన్‌లో ముస్తాబైతే నచ్చినవాడి ఎదలో పెను తుఫానే.కాకపోతే, ఆ అలంకరణ ఏ పెండ్లికో, పండగకో పరిమితం అవుతున్నది. కొత్తతరం అమ్మాయిలు.. ప్రత్యేక సందర్భాల్లోనూ చీరను దూరం పెడుతున్నారు. ఈ ధోరణి మృణాళిని శాస్త్రిని బాధపెట్టింది. ఆమె స్థాపించిన '6 యార్డ్స్ ప్లస్'.. చీరకట్టును యువతులకు దగ్గర చేస్తున్నది.నార చీర నుంచి పట్టు చీర వరకు దేని అందం దానిదే. ఎన్ని మాడ్రన్ డ్రెస్సులు వచ్చినా చీరకట్టుకు మించిన సోయగం లేదని తేలిపోయింది. కాకపోతే, చీరను సంప్రదాయ వేడుకలకే పరిమితం చేస్తున్నది నేటి తరం. దీంతో ఆ వైభవం మసకబారుతున్నది. చీర పట్ల ఉన్న అపోహలను, చీరకట్టు విషయంలో ఉన్న భయాలను పోగొట్టి.. గత వైభవం తీసుకురావాలన్నది '6 యార్డ్స్ ప్లస్' ఫౌండర్ మృణాళిని శాస్త్రి లక్ష్యం. వివిధ ప్రాంతాలకు చెందిన సంప్రదాయ చీరలను పరిచయం చేస్తూనే.. ఆరు గజాల చీరల సంస్కృతిని ఒక ఫ్యాషన్‌గా ప్రచారం చేస్తున్నారామె. మరోపక్క 'శారీ రివైవల్' ప్రణాళికతో పాతతరం చీరలకు కొత్త సొబగులు అద్ది భవిష్యత్ తరాలకు చేరవేసే ప్రయత్నం చేస్తున్నారు. మృణాళిని ఎంబీఏ చేశారు. కొంతకాలం ప్రభుత్వ సంస్థలు, ఎన్జీవోల తరఫున పని చేశారు. కానీ ఎక్కడో అసంతృప్తి. తన కల వేరు, చేస్తున్న కొలువు వేరు అనిపించింది. దీంతో తన అభిరుచినే కెరీర్‌గా ఎంచుకున్నారు. ఫ్యాబ్రిక్ రంగం వైపు అడుగులు వేశారు. %చిన్నతనంలో వేడుక ఏదైనా సరే, అమ్మ తనకు చీర చుట్టేసేది. దీంతో చీరతో పరిచయం, స్నేహం, బంధం.. అన్నీ కుదిరేశాయి. పెద్దయ్యాక కూడా ఆ ప్రేమ తగ్గలేదు. ఆఫీసుకు వెళ్లినప్పుడూ చీరలే కట్టేవారామె. ఆ మక్కువ కొద్దీ ఐదేండ్ల క్రితం.. '6 యార్డ్స్ ప్లస్' ప్రారంభించారు. పండుగ పబ్బాల వరకూ ఫర్వాలేదనిపించినా.. మిగతా సమయాల్లో చీరలు కాళ్లకు అడ్డుతగులుతాయని యువతుల భయం. కానీ అలవాటైతే చీరకట్టును మించిన సౌకర్యం లేదని భరోసా ఇస్తున్నారు మృణాళిని. 'కెరీర్ మహిళను హుందాగా చూపడంలో చీరల తర్వాతే.. ఏ దుస్తులైనా' అంటారామె.



**ట్రస్టెలిష్‌గా..** వైవిధ్యమైన చీరకట్టుతో అందరినీ ఆకట్టుకుంటారు మృణాళిని. ఒక్కో ప్రాంతంలో ఒక్కో రకమైన చీరకట్టు ఉంటుంది. ఎవరి సంస్కృతికి తగినట్టు వారు చీరలు కట్టుకుంటారు. పొలం పనులకు వెళ్లేటప్పుడు ఒకలా, పూజల సమయంలో ఒకలా ధరిస్తారు. ఇవే కాదు, ఇంకా చాలా కట్టుబడులు ఉన్నాయి. వాటన్నిటిని వెలుగులోకి తెచ్చే ప్రయత్నం చేస్తున్నారు మృణాళిని. కుచ్చిళ్లు పెట్టుకోవడం తెలియని వారికి ప్రాథమిక పాఠాలు బోధిస్తారామె. క్షణాల్లో ముస్తాబు కావడానికి రెడీమేడ్ చీరలనూ రూపొందిస్తారు.

**'శారీ రివైవల్' ప్రోగ్రామ్**



చీర ఓ మధుర జ్ఞాపకం. బీరువాలో కొలువైన ఒక్కో చీరతో ఓ అనుభూతి ముడిపడి ఉంటుంది. దాని వెనుక ఏదో ఓ కథ ఉంటుంది. అవన్నీ భవిష్యత్ తరాలకు తెలిసేలా 'శారీ రివైవల్' ప్రోగ్రామ్ ప్రారంభించారు. పాత చీరల పునరుద్ధరణకు శ్రీకారం చుట్టారు మృణాళిని. బంజారాహిల్స్ కమలాపురి కాలనీలోని '6 యార్డ్స్ ప్లస్' ఆవరణలో పాత చీరలను కొత్త డిజైన్లతో తీర్చిదిద్దుతున్నారు. అంతెందుకు.. గోవా 'కుందీ' చీరలు, సిద్ది పేట 'ముత్యంగడి' చీరలు పైకి నిరాడంబరంగా కనిపించినా రాజసాన్ని ప్రదర్శిస్తాయి. మార్కెట్‌లో అరుదుగా దొరికే ఈ చీరలకు కొత్త హంగులు అద్ది అందిస్తారామె. కాబట్టే ఆ చీరలు విదేశాలకూ వెళు తున్నాయి. వెబ్‌సైట్ ద్వారా ఆన్‌లైన్‌లోనూ విక్రయిస్తున్నారు. 'చీరకు ప్రాణంపోయడంలో ఎంతో మంది కళాకారుల శ్రమ దాగి ఉంటుంది. ఆ గొప్పతనం పిల్లలకు తెలియజెప్పాల్సిన బాధ్యత మనదే. అప్పుడే వాళ్లు చీరతో అనుబంధాన్ని పెంచుకోగలరు' అంటారు మృణాళిని. ఆమె ఆంత్రప్రెన్యూర్‌షిప్ కలలకు 'వీ హబ్' మద్దతు పలికింది. నెట్ వర్కింగ్ అందించింది. మార్కెటింగ్ మెళకువలు నేర్పింది. వ్యాపార విస్తరణకు దోహదపడింది. విజయానికి సాయపడింది.

చిన్న యసులోనే పెండ్లి. పెద్ద చదువు ఆలోచనకు బ్రేక్ పడింది. ఇల్లు, భర్త, పిల్లలే లోకంగా బతికింది. ఆరేండ్ల తర్వాత ఊపిరి పీల్చుకునే అవకాశం వచ్చింది. తిరిగి చదువు కొనసాగించింది. ప్రైవేటు టీచర్‌గా పిల్లలకు పాఠాలు బోధించింది. ట్యూటర్‌గానూ పనిచేసింది. అయినా, ఎదుగూ బొదుగూ లేని జీవితం. ఆదాయం విషయంలోనూ అంతులేని అసంతృప్తి. వ్యాపారం చేద్దామన్నది ఒకప్పటి కల. కానీ ఆర్థిక పరిస్థితులు అడ్డొచ్చాయి. అన్ని తలుపులూ మూసుకుపోయి, అన్ని ఆశలూ ఆవిరైపోయి.. తన ఉనికే ప్రశ్నార్థకమైందని బాధపడుతున్న సమయంలో 'దళిత బంధు' కాంతిరేఖలా కనిపించింది. 'వీ హబ్' ఆమెను పారిశ్రామిక వేత్తగా నిలబెట్టింది. మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా ఘట్‌కేసర్‌కు చెందిన నీరేటి మౌనిక విజయ ప్రస్థానమిది.%కొన్ని జీవితాల్లో సినిమాలను తలపించే మలుపులు ఉంటాయి. స్ఫూర్తి కథనాలను గుర్తుకుతెచ్చే విజయాలూఉంటాయి. తనకంటూ ఓ రోజు వస్తుందనీ, దర్జాగా వ్యాపారం చేసుకుంటాననీ నీరేటి మౌనిక కలలో కూడా ఊహించి ఉండదు. హుజూరాబాద్ నియోజకవర్గంలోని సింగాపూర్ తన స్వగ్రామం. చిన్నతనంలోనే పెండ్లయింది. అప్పటికి తను ఇంటర్ చదువుతున్నది. ఆ తర్వాత, డిగ్రీ చేయాలనీ, వీలైతే ఎంబీయే పట్టా అందుకోవాలనీ ఆమె స్వప్నం. కానీ, వివాహంతో ఆమె కలల రెక్కలు తాత్కాలికంగా తెగిపోయాయి.

# కొంగొత్త జీవితం..

కొంతకాలానికి పరిస్థితులు సర్దుకున్నాయి. చిన్నప్పటి నుంచీ చదువుపై ఉన్న ఆసక్తితో తిరిగి చదువు కొనసాగించింది. డిగ్రీ పూర్తి చేసింది. భర్త చిరుద్యోగి. ఇద్దరు పిల్లలు. కుటుంబానికి ఆసరాగా కొంతకాలం ప్రైవేటు స్కూల్‌లో టీచర్‌గా పనిచేసింది. ప్రతినిత్యం గంటల తరబడి నిలుచునే పాఠాలు చెప్పడం వల్ల వెన్ను నొప్పి, సయాటికా వంటి సమస్యలు తలెత్తాయి. దీంతో టీచర్ ఉద్యోగాన్ని వదిలేసింది. ఇంట్లోనే ట్యూషన్స్ చెప్పింది. ఈ ఆదాయమూ అంతంత మాత్రమే. మనసులో ఏదో వెలితి. సొంతంగా ఏదైనా వ్యాపారం చేద్దామంటే పెట్టుబడి పెట్టే స్తోమత లేదు. ఈ పరిస్థితుల్లో 'దళిత బంధు' పథకం మౌనికకు బాసటగా నిలిచింది.

**'వీ హబ్' మార్గనిర్దేశంలో..** ఎంతోమంది గ్రామీణ మహిళలను పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దిన 'వీ హబ్' వేదిక.. దళితబంధు లబ్ధిదారులకూ మార్గనిర్దేశం చేసింది. దళితబంధుకు ఎంపికైనవారిలో ఔత్సాహిక మహిళలను గుర్తించి వ్యాపారవేత్తలుగా తీర్చిదిద్దేందుకు కృషి చేసింది. ఇదే క్రమంలో మౌనికకూ 'వీ హబ్' తోడ్పాటు అందించింది. ఏ యూనిట్ ఏర్పాటు చేసుకోవాలనే విషయంలో మౌనిక తర్జనభర్జన పడింది. కిడ్స్‌వేర్ దుకాణం నడపాలని తొలుత భావించింది. ఆమె భర్తకు డ్రైవింగ్ తెలుసు. దీంతో ట్యాక్సీ కొనాలనే ఆలోచనా వచ్చింది. ఆ సమయంలోనే వీ హబ్ ఓరియంటేషన్ సెషన్‌కు హాజరైంది. అక్కడే తనకంటూ ఓ స్పష్టత వచ్చింది. వ్యాపారం ద్వారా కుటుంబ ఆదాయం పెరిగి తన కాళ్లమీద తాను నిలబడగలనని భావించింది. వ్యాపారం బాగా నడిస్తే.. ఎప్పుడైనా ట్యాక్సీ కొనుగోలు చేయవచ్చని భర్తకు నచ్చ జెప్పింది. కంప్యూటర్ ఎంబ్రాయిడరీ, స్టేషనరీ షాప్ పెట్టుకోవాలని సంకల్పించింది. కంప్యూటర్ ఎంబ్రాయిడరీలో శిక్షణ కూడా తీసుకుంది. యూనిట్ రిజిస్ట్రేషన్, లైసెన్స్, యంత్రాల కొనుగోలు, కొటేషన్ల ధ్రువీకరణ, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఆమోదం, మార్కెటింగ్ తదితర అంశాల్లో 'వీ హబ్' ఆమెకు అండగా నిలబడింది. ప్రతిదశలోనూ నడిపించింది.

**నెరవేరిన 'కల'..** మౌనిక వ్యాపార స్వప్నాన్ని 'దళితబంధు' నెరవేర్చింది. ఆమె జీవితంలో కొత్త వెలుగులు తెచ్చింది. ఉపాధి కోసం మౌనిక కుటుంబం ఘట్‌కేసర్ ప్రాంతానికి వలస వచ్చి ఉంటున్నది. దీంతో ఈ ప్రాంతంలోనే కంప్యూటర్ ఎంబ్రాయిడరీ, స్టేషనరీ షాప్‌ను ఏర్పాటుచేసుకుని ఆత్మగౌరవంతో బతుకుతున్నది. ట్యూటర్‌గా ఉన్నరోజుల్లో కనాకష్టంగా నెలకు నాలుగువేలు సంపాదించిన చేతులతోనే.. వ్యాపారాన్ని ప్రారంభించిన నాటి నుంచే నెలకు రూ.10వేలకు పైగా ఆర్జిస్తున్నది. బతకడానికి గతంలో ఎన్నో కష్టాలు పడ్డామని, జీవితం ఇంత బాగుంటుందని కలలో కూడా అనుకోలేదని మౌనిక సంబురంగా చెబుతున్నది. ఇద్దరు అమ్మాయిలను బాగా చదివిస్తానని వివరించింది. త్వరలోనే వ్యాపారాన్ని మరింతగా విస్తరించుకుంటానని వెల్లడించింది. అవును, ఒక విజయంతోనో, ఒక మలుపు దగ్గరో ఆగిపోవడం ఆంత్రప్రెన్యూర్స్ లక్షణం కాదు. ముమ్ముందుకు సాగుతూనే ఉండాలి.. మౌనికా పరుగెత్తాలిక!



# ఏకదమ్ ఫిట్





ఆరోగ్యంగా ఉండాలంటే.. ఫిట్‌గా ఉండాలి. ఫిట్‌గా ఉండాలంటే.. బరువును అదుపులో ఉంచాలి. అయితే, అదనపు కొవ్వును వదిలించుకోవడం అంత సులభమైన వ్యవహారం కాదు. ఆ ప్రయత్నంలో ఉన్నవారికి శాస్త్రీయమైన మార్గాన్ని చూపుతున్నారు క్లినికల్ న్యూట్రిషనిస్ట్, మైండ్ అండ్ బాడీ ట్రాన్స్‌ఫర్మేషన్ కోచ్.. దీపిక చలసాని. ఆమె నేతృత్వంలోని 'ఫిట్4లైఫ్ ఇండియా'ఊబకాయంపై యుద్ధం ప్రకటించింది. దీపిక చలసాని.. పుణెలో పుట్టి పెరిగారు. తమిళనాడు నీలగిరి జిల్లాలోని కోటగిరి బోర్డింగ్ స్కూల్‌లో చదివారు. సింబయాసిస్ ఇంటర్నేషనల్ యూనివర్సిటీ నుంచి ఎకనమిక్స్‌లో పోస్ట్ గ్రాడ్యుయేషన్ చేశారు. ఎంబీఏ పట్టా కూడా ఉంది. ఆ తర్వాత కార్పొరేట్ కెరీర్ మొదలైంది. మైక్రోసాఫ్ట్, విప్రో, గూగుల్ తదితర దిగ్గజ సంస్థలకు సేవలందించారు. ఆ సమయంలోనే పెండ్లయింది. ఇద్దరు పిల్లలు. కెరీర్‌లో చాలా పేరు సంపాదించారు. ఖ్యాతి వచ్చినా, డబ్బు పోగైనా.. ఆరోగ్యం తీవ్రంగా దెబ్బతింది. తరచూ ప్రయాణాలు, తీరిక లేనంత ఒత్తిడి వల్ల రోగాలు చుట్టు ముట్టాయి. నాలుగు పదులు నిండకుండానే బీపీ, షుగర్ దాడి చేశాయి. నిస్సత్తువ ఆవహించింది. బరువు కూడా అధికమైంది. ఒక దశలో 95 కిలోలు దాటింది. ఆరోగ్యంగా ఉంటేనే ఏదైనా సాధించొచ్చు. ఒంటినిండా రోగాలు ఉన్నప్పుడు, బీరువా నిండా డబ్బున్నా వృథా అని తెలుసుకున్నారు. ఉద్యోగానికి స్వస్తి పలికి.. బరువు తగ్గే మార్గాలు అన్వేషించారు. ఎంతోకొంత తగ్గినా సైడ్ ఎఫెక్ట్స్ వచ్చేవి. ఏం చేయాలో అర్థమయ్యేది కాదు. 'ఇంత చదువు చదివి నా ఆరోగ్యాన్ని నేనే కాపాడుకోలేక పోతున్నానే?' అని బాధపడేవారు.

**సమాధానం కోసం..** దీపిక తండ్రి సుబ్బారావు కూడా ఊబకాయంతో బాధపడేవారు. కానీ పట్టుదలతో పాతిక కిలోలు వదిలించుకున్నారు. 'నేను మాత్రం తగ్గలేనా?' అనుకున్నారు దీపిక. 'బరువు తగ్గాలంటే ఏం చేయాలి?' అనే ప్రశ్నకు జవాబు వెతికారు. ఈ క్రమంలో కొత్త విషయం తెలిసింది. డైట్ కంట్రోల్ కంటే మైండ్ కంట్రోల్ ముఖ్యమని అర్థమైంది. మైండ్ మేనేజ్‌మెంట్‌కు సంబంధించి వివిధ కోర్సులు చేశారు. 'ఈటింగ్ థెరపీ' ప్రాక్టీస్ చేశారు. పళ్లెంలో పోషకాలకు స్థానం కల్పించారు. ఒక్కసారిగా భారీగా బరువు తగ్గడం కంటే.. మెల్లమెల్లగా తగ్గే పద్ధతినే ఎంచుకున్నారు. రెండు సంవత్సరాల్లో 95 కిలోల నుంచి 68 కిలోలకు వచ్చారు. బరువు తగ్గుతున్నప్పుడు బాడీలో డిటాక్సిఫికేషన్ మొదలవుతుంది. నీరసంగా అనిపిస్తుంది. ఫుడ్ ట్రస్టైల్ మారడం వల్ల తరచూ మూడ్ మారిపోతుంది. చిన్న చిన్న విషయాలకే కోపం వస్తుంది. ఇష్టమైన రుచులకు దూరంగా ఉండటం కష్టంగానే ఉంటుంది. ఇవన్నీ అదుపు చేయడానికే.. మైండ్ కంట్రోల్ థెరపీని పరిచయం చేస్తారు దీపిక. మనసును గెలిస్తే, పొట్టను గెలవడం ఏమంత కష్టం కాదు. అలా మనసు కేంద్రంగా ఊబకాయంపై పోరాటం మొదలుపెట్టారు.

**సన్నిహితులతో మొదలై..** క్రమంగా 23 కిలోల బరువు తగ్గిన దీపికను చూసి బంధువులు, స్నేహితులు ఆశ్చర్యపోయారు. 'ఎలా సాధ్యమైంది?' అని అడిగారు. దీంతో దీపిక తాను అనుసరించిన వెయిట్ మేనేజ్‌మెంట్ సూత్రాలను వారికీ పరిచయం చేశారు. చాలామందిలో మంచి ఫలితాలు కనిపించాయి. దీంతో బరువు తగ్గాలనుకునే వారికోసం 'ఫిట్4లైఫ్ ఇండియా' పేరుతో ఒక వేదిక ఏర్పాటు చేశారు దీపిక. ఆన్‌లైన్, ఆఫ్‌లైన్‌లో శిక్షణ ప్రారంభించారు. అంతలోనే కరోనా రావడంతో ఆన్‌లైన్‌కే పరిమితం చేశారు. అక్కడితో ఆగకుండా.. విదేశాలకు వెళ్లి అధునాతన పద్ధతులు అధ్యయనం చేశారు. ఇప్పుడు ఐదు ఖండాల్లో ఫిట్4లైఫ్ ఇండియా సేవలందిస్తున్నది. దేశ మంతటా ఫిట్4లైఫ్‌కు క్లయింట్లు ఉన్నారు. 'బరువు తగ్గడం వల్ల శరీరమే కాదు, మనసూ తేలికపడుతుంది. వృద్ధాప్య లక్షణాలు దూరం అవుతాయి. నా దృష్టిలో ఇదొక సామాజిక వ్యాపారం. ఊబకాయంపై యుద్ధం. అధిక బరువుపై పోరాటం' అంటారు దీపిక.

**తగ్గాలంటే..** ఆహారపు అలవాట్ల విషయంలో క్రమశిక్షణ తప్పితే.. వేగంగా బరువు పెరిగే ప్రమాదం ఉంది. ఒక్కొక్కరి శరీరతత్వం ఒక్కోలా ఉంటుంది. శరీర వ్యవస్థను, జీర్ణశక్తిని బట్టి డైట్ నిర్ణయించుకోవాలి. మేం ఇచ్చే ఫుడ్ వాళ్ల మైండ్‌సెట్‌కి సూట్ అవుతుందా లేదా అన్నదీ పరిశీలిస్తాం. ఫ్యామిలీ ఫుడ్ హిస్టరీని బట్టి ఆహార అలవాట్లలో చిన్న చిన్న మార్పులు చేసి.. బరువుకు, వయసుకు తగినట్టు ప్రొటీన్లు అందిస్తాం.

# రంగుల రాజ్యం!

ప్రకృతి నిండా రంగులే. పరికించి చూస్తే అడుగు అడుగుకో వర్ణం. అణువు అణువులో అద్భుతం. మనం అడిగినవీ, అడగనివీ చాలానే ఇచ్చింది. కానీ, మనమే ప్రకృతికి దూరంగా వచ్చేశాం. వికృతికి అలవాటు పడిపోయాం. కృత్రిమత్వానికి దగ్గరయ్యాం. ప్రకృతి నిండా రంగులే. పరికించి చూస్తే అడుగు అడుగుకో వర్ణం. అణువు అణువులో అద్భుతం. మనం అడిగినవీ, అడగనివీ చాలానే ఇచ్చింది. కానీ, మనమే ప్రకృతికి దూరంగా వచ్చేశాం. వికృతికి అలవాటు పడిపోయాం. కృత్రిమత్వానికి దగ్గరయ్యాం. మళ్లీ ప్రకృతి వైపు, సహజత్వం వైపు అడుగులేస్తే ఎంత బాగుంటుందో వివరిస్తున్నారు మాన్య చేరబుద్ధి. నేచురల్ డైయింగ్ కాన్సెప్ట్‌తో సహజ సిద్ధమైన రంగులను పరిచయం చేస్తున్నారామె.ఇష్టమైన షర్ట్ మీద కాఫీ మరక పడితే మనసు విలవిల్లాడుతుంది. ఖరీదైన పట్టుచీరకు మొండి మరక అంటుకుంటే గుండె జారి గల్లంతైపోతుంది. అదేదో సబ్బుల కంపెనీ ప్రకటనలో చెప్పినట్టు మరక మంచిదే అంటున్నది మాన్య. కాకపోతే అది సహజంగా తయారు చేసుకున్నది అయితే చాలంటుంది. సహజ పద్ధతుల్లో దుస్తుల మీద రంగుల అద్దకం గురించి అధ్యయనం చేసిందామె. ఎంతో మందికి ఆన్‌లైన్‌లో నేచురల్ డైయింగ్ గురించి అవగాహన కల్పిస్తున్నది మాన్య చేరబుద్ధి.నేచురల్ డైయింగ్ కొత్తగా వచ్చిందేం కాదు. పురాతన కాలం నుంచీ ఉన్నదే. బట్టలు రంగురంగుల్లో ఆకర్షణీయంగా కనిపించేందుకు పూలు, ఆకులు, సుగంధ ద్రవ్యాల నుంచి తీసిన వర్ణాలను వాడేవారు. సింథటిక్ డైయింగ్ పెరిగిన తర్వాత ఈ ప్రక్రియ క్రమంగా కనుమరుగు అవుతున్నది. చాలామంది పిల్లలకు రంగులు ఎక్కడి నుంచి వస్తాయో కూడా తెలియదు. ఎక్కడో పరిశ్రమల్లో తయారు చేస్తారనే అనుకుంటారు. కానీ, 'ప్రకృతి మనకు తీరొక్క రంగులను బహుమతిగా ఇచ్చింది. రంగులు కూడా ఒక రకమైన ఔషధమే' అంటారు మాన్య.



ఈ సహజ వర్ణాలను పసుపు, ఉల్లిపొట్టు, దానిమ్మ తొక్కలు, రకరకాల పూలు, మోదుగు ఆకులు, పోకలు, టీ పొడి, కాఫీ పొడి, మంజిష్ఠ, పత్తిముగం వంటి వాటితో తయారు చేసుకుని.. వస్త్రాలపై నైపుణ్యంతో అద్దుతుంది మాన్య.సహజ సిద్ధమైన రంగుల తయారీకి ప్రత్యేక పద్ధతులు ఉంటాయి. ముందు మనకు కావాల్సిన రంగు దేని నుంచి వస్తుందో గుర్తించాలి. తర్వాత ఆ పదార్థాన్ని వేడినీళ్లలో 40 నిమిషాల పాటు మరగబెట్టాలి. అప్పుడే, అందులోని రంగు నీటిలోకి దిగుతుంది. డై వేసే ముందు బట్టలను పటిక నీళ్లలో నానబెట్టాలి. తర్వాత నీడలో ఆరేయాలి. అయితే, మనం డై వేయాలనుకున్న ఫ్యాబ్రిక్ కాటన్‌ది అయితేనే రంగు బాగా అంటుకుంటుంది. పసుపు, సుగంధ ద్రవ్యాలు, పూల రంగులు అద్దకం చేసిన వస్త్రాలను నిత్యం ధరించడం వల్ల అందులోని ఔషధ గుణాలు శరీరానికి మేలు చేస్తాయి. చెమట వాసనను అడ్డుకుంటాయి.



**ఆయుర్ వస్త్రం..** ఇప్పటి వరకు మాన్య ఐదువేల మందికి సహజ వర్ణాల తయారీ పద్ధతిని నేర్పింది. అందులో ఓ యాభైమంది నేచురల్ డైయింగ్ బిజినెస్ కూడా స్టార్ట్ చేశారు. నేచురల్ డైయింగ్ పుట్టిందే భారతదేశంలో. మనకు ఆయుర్వేదం మాత్రమే తెలుసు. 'ఆయుర్ వస్త్ర' అనే అంతే ప్రాచీన శాస్త్రం కూడా ఒకటి ఉందన్న సంగతే మరిచిపోయాం. ఈ విషయాలు అందరికీ తెలిసేలా సెమినార్‌లు, వర్క్‌షాప్‌లు, క్లాసులు నిర్వహిస్తున్నది మాన్య. హైదరాబాద్‌లో పుట్టి పెరిగిన మాన్యకు చిన్నప్పటి నుంచీ కళలు, ప్రకృతి అంటే ఇష్టం. ఆ మక్కువతోనే చిన్నప్పటి నుంచీ ఆకులు, పూలను గమనించేది.

PRAJA PRASHNA
ప్రజాప్రశ్న
RNI : TELTEL/2021/80267 తెలుగు దినపత్రిక
ఆదివారం 26 అక్టోబర్2025

# కాల్పుల్లో ఇద్దరు దొంగలకూ గాయాలయ్యాయి

## చాదర్‌ఘాట్‌లో పోలీసుల కాల్పులపై సీపీ సజ్జనార్ స్పందన



హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) నగరంలోని చాదర్‌ఘాట్ ప్రాంతంలో శుక్రవారం సాయంత్రం కాల్పుల ఘటన కలకలం రేపింది. సెల్‌ఫోన్ దొంగిలించి పారిపోతున్న ఇద్దరు దొంగలను పట్టుకునేందుకు ప్రయత్నించిన పోలీసులపై వారు కత్తితో దాడికి యత్నించారు. దీంతో ఆత్మరక్షణ కోసం పోలీసులు జరిపిన కాల్పుల్లో ఇద్దరు నిందితులు గాయపడ్డారు. ఈ ఘటనపై సమాచారం అందుకున్న హైదరాబాద్ పోలీస్ కమిషనర్ సీవీ సజ్జనార్ సంఘటనా స్థలానికి చేరుకుని వివరాలు ఆరా తీశారు. గాయపడిన దొంగలను పోలీసులు అదుపులోకి తీసుకుని చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించారు. పట్టుబడిన వారిలో ప్రధాన నిందితుడు ఒమర్ అని, అతనిపై నగరంలోని వివిధ పోలీస్ స్టేషన్లలో 25 కేసులు నమోదై ఉన్నాయని సీపీ సజ్జనార్ మీడియాకు వెల్లడించారు. ఒమర్‌పై రౌడీషీట్ కూడా ఉందని తెలిపారు. "నిందితుడు ఒమర్‌పై గతంలో రెండుసార్లు పీడీ యాక్ట్ ప్రయోగించాం. 2016లో కామాటిపురా పోలీస్ స్టేషన్ పరిధిలో, 2020లో హుస్సేనీ ఆలమ్ పోలీస్ స్టేషన్ పరిధిలో పీడీ యాక్ట్ కింద కేసులు నమోదయ్యాయి. రెండుసార్లు ఏడాది పాటు చంచల్‌గూడ జైలులో శిక్ష అనుభవించినా అతని ప్రవర్తనలో మార్పు రాలేదు. జైలు నుంచి బయటకు వచ్చాక కాలాపత్తర్ పోలీస్ స్టేషన్‌లో మరో రెండు కేసులు నమోదయ్యాయి" అని సీపీ సజ్జనార్ వివరించారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన తెలిపారు.

# ద్విచక్ర వాహణాలపై సరకుల రవాణ

- మోటర్ వాహణ చట్టం ఉల్లంగణ
- అస్తవ్యస్తంగా మారిన ట్రాఫిక్ సమస్య
- టూవీలర్స్, ఆటోవాలల నిర్లక్ష్యపు డ్రైవింగే కారణం
- కొన్ని మార్పులతో ద్విచక్ర వాహణాలపై సరకుల తరలింపు
- మోటారు వాహణ చట్టానికి గండి కొట్టి ద్విచక్ర వాహణాలకు భారీగా మార్పులు
- మార్పులు చేసిన ద్విచక్ర వాహణాలపై కూరగాయలు, నిర్మాణ సామాగ్రి, గృహోపకరణ వస్తువుల తరలింపు
- వాహణాలకు మార్పుచేయడం నేరమని ద్విచక్ర వాహణా తయారిదారుల హెచ్చరికలు - పట్టించుకోని వాహణధారులు
- టూవీలర్స్ పై సరకుల రవాణ పై అధికారులు కఠిన చర్యలు తీసుకోవాలి







హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)నగర రోడ్లపై ట్రాఫిక్ సమస్య పరిష్కరించలేని అంశంగా మారిపోయింది. దీనిపై ఏకంగా ప్రభుత్వమే చేతులెత్తేయడం గమనించాల్సిన అంశం. ముఖ్యంగా ట్రాఫిక్ సమస్యకు కారణాలు, పరిష్కరించుకొనే మార్గాలపై సవివరంగా సమీక్షలు జరపాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ఇక పోతే రోడ్లపై ద్విచక్ర వాహణ దారుల రాష్ డ్రైవింగ్, ఆటో వాలల నిర్లక్ష్యపు ధోరణి వల్ల ట్రాఫిక్ కు తీవ్ర అంతరాయం ఏర్పడుతుండగా ద్విచక్ర వాహణాలకు కొద్దిపాటి మార్పులు చేసుకొని వాటిపై భారీగా కూరగాయలు, ఇతర నిత్యావసర వస్తువులు, చిన్న పిల్లలు తినే తిను బండారాలను యద్దేశ్చగా తరలిస్తు ట్రాఫిక్ సమస్యలకు ముఖ్యకారణభూతులవుచున్నను ట్రాఫిక్ పోలీసులలో చలనం లేకపోవడం గమనార్హం. మోటారు వాహన చట్టం ప్రకారం ద్విచక్ర వాహణాలపై సరకుల రవాణ చేయడం నిషేధించబడింది. కాని మన ట్రాఫిక్ పోలీసుల పుణ్యమా అని టూవీలర్స్ పై నిషేదించబడిన సరకుల రవాణ చేసే వ్యాపారులతో రోడ్లపై ప్రయాణించే వాహణచోధకులకు తీవ్ర అంతరాయంగా మారింది. వాహణ చట్టాలను ఉల్లంఘించిన ద్విచక్ర వాహనాలను కొన్ని మార్పులతో క్యారేజ్ వాహనాలుగా మార్పు చేసుకొని సరకుల రవాణ చేయడం నిబంధనలకు పూర్తిగా విరుద్ధమైనప్పటికి సంబంధిత అధికారుల నుండి స్పందన లేదు.తమ అవసరానుగుణంగా ఒక ద్విచక్ర వాహనాన్ని కేవలం 5 - 10 వేల వరకు వెచ్చించి అక్రమ వాణిజ్య వాహనంగా మార్చి తమ కార్యకలాపాలను నిరాగటంగా కొనసాగిస్తు తోటి వాహణదారులకు చుక్కలు చూపుతున్నారు. ఈ వాహణాలతో తమకే కాకుండా రోడ్డుపై ప్రయాణించే ఇతర ప్రయాణికులకు ప్రమాధాలు కలిగిస్తున్నారు. ద్విచక్ర వాహనాల తయారీదారులు వాహనానికి మార్పులు చేయవద్దని ప్రత్యేకంగా హెచ్చరించారు, కానీ నిబంధనలను ఉల్లంఘించే వారు ఈ హెచ్చరికలను ఖాతర్ చేయకపోవడం గమనార్హం. నగరంలోని శివారు ప్రాతాలలో ఈ సమస్య మరింత ఎక్కువగా ఉంది.

ఈ అక్రమ వాణిజ్య వాహనాలను కూరగాయలు, నిర్మాణ సామగ్రి, ఫర్నిచర్, ఇతర గృహోపకరణాలను రవాణా చేయడానికి ఉపయోగిస్తున్నారు. నగరంలోని అనేక ప్రాంతాల్లో ఇటువంటి వాహనాలు బహిరంగంగా తయారు చేస్తుండగా, జిల్లా రవాణా శాఖాధికారులుగాని ట్రాఫిక్ పోలీసులకు సోయి లేకపోవడం విడ్డూరంగా ఉందని విమర్శలు వినిపిస్తున్నాయి. మోటారు వాహన చట్టాన్ని స్పష్టంగా ఉల్లంఘించినందున అలాంటి వాహనాలను పూర్తిగా నిషేధించాల్సిన అవసరం ఉంది

ఇలాంటి చట్టవిరుద్ధంగా తయారు చేసిన వాహనాలపై ట్రాఫిక్ పోలీసు సిబ్బంది దృష్టి సారించాలని రోడ్లపై సంచరించే మార్పులు చేసిన వాహణాలను తనిఖీ చేసి నిబంధనలను ఉల్లంఘించినట్లు నిరూపితమైతే వారిపై మోటారు వాహణ చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్లు వినిపిస్తున్నాయి.

# అపార్ట్ మెంట్లు వద్దు.. విల్లాలు ముద్దు

## హైదరాబాద్ లో నయా ట్రెండ్



హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) తెలంగాణలో మొన్నటి వరకు రియల్ ఎస్టేట్ వ్యాపారంలో స్తబ్ధత నెలకొంది. ఇప్పుడిప్పుడే పుంజుకుంటోంది. హైడ్రా కారణంగా చాలా మంది ఇళ్ల కొనుగోలుకు వెనుకాడారు. అయితే మారుతున్న పరిస్థితుల నేపథ్యంలో ఇప్పుడు అపార్టుమెంట్లు కొనేవారు తగ్గిపోతున్నారు. చిన్నదైనా సొంత ఇల్లు ఉండాలని చాలా మధ్య తరగతి ప్రజలు భావిస్తున్నారు. కాస్త సంపన్నులు, ధనవంతులు అయితే.. విల్లాలవైపు చూస్తున్నారు. దీంతో హైరైజ్ టవర్స్ చుట్టూ తిరిగిన పెట్టుబడులు, ఇప్పుడు గేటెడ్ కమ్యూనిటీ విల్లాలవైపు మళ్లాయి. ముఖ్యంగా పశ్చిమ హైదరాబాద్‌లోని బాచుపల్లి, పటాన్‌చెరు, గోపన్‌పల్లి, కొల్లూరు, మంచిరేవుల ప్రాంతాల్లో నెలకో కొత్త విల్లా ప్రాజెక్టు ప్రారంభమవుతోంది. "ఐటీ కారిడార్‌కు దగ్గరగా ఉండే నివాస ప్రాంతాలే ఇప్పుడు రియల్ ఎస్టేట్ హాట్‌జోన్" అని బిల్డర్లు చెబుతున్నారు.

**రణగొణ ధ్వనులకు దూరంగా.. ప్రకృతికి దగ్గరగా**

చాలా మంది నగరవాసులు ఇప్పుడు అపార్ట్‌మెంట్ జీవితం నుంచి బయటకు వచ్చి వ్యక్తిగత స్థలాన్ని కోరుకుంటున్నారు. పిల్లల విద్య, ఉద్యోగం, శివార్లలో సులభ రవాణా సదుపాయాలు కలవడంతో సిటీ వద్ద శాంతమైన వాతావరణం కోరే వర్గం పెరుగుతోంది. సొంత ఇంట్లో తోటలు, వ్యక్తిగత ఆవరణ, తగినంత స్పేస్ ఇవన్నీ ప్రస్తుతం నగర మధ్యలో లభించని విలువైన "లగ్జరీలు". అందుకే నగరానికి దూరంగా ఔట్‌కట్స్‌లో ప్రకృతికి దగ్గరా జీవించాలని కోరుకుంటున్నారు.

**ట్రిప్లెక్స్ విల్లాలు**

ఇటీవలి విల్లా ప్రాజెక్టులు ఎక్కువగా ట్రిప్లెక్స్ నమూనాలో కడుతున్నారు. భూగర్భ ఫ్లోర్లో వంటగది, పెద్దల గది, మొదటి అంతస్తులో పిల్లల మంచిగదులు, ప్రైవేట్ బాత్‌రూమ్స్, పై అంతస్తులో హోంథియేటర్, అతిథుల గదులు లేదా రూఫ్ గార్డెన్స్ ఉండేలా చూసుకుంటున్నారు. ఒక్కో విల్లాకు స్థలం విస్తీర్ణం 150 నుంచి 1000 గజాల వరకు ఉండేలా చూసుకుంటున్నారు. పెద్ద స్థలాల్లో ముందుభాగంలో గార్డెన్, వెనక బ్యాక్యార్డ్ ఏర్పాటు సంప్రదాయ పట్టణ విలాసాన్ని తిరిగి తెస్తోంది.

**పాశ్చాత్య శైలిలో ప్రాజెక్టులు**

కొత్త తరం బిల్డర్లు కేవలం ఇటుకల ప్రాజెక్టులకే పరిమితం కావడం లేదు. ఫారెస్ట్ టౌన్, ఎకో విల్లా, రివర్ వ్యూ రిజిడెన్స్ వంటి థీమ్ ప్రాజెక్టులు పెద్దగా ఆకర్షణ పొందుతున్నాయి. పచ్చదనం, శిల్పకళ, సుస్థిరత కలగలిపిన ఈ విల్లాలు మధ్యతరగతి నుండి ప్రీమియం వర్గం వరకు అందరినీ ఆకట్టుకుంటున్నాయి.

**నలువైపులా విస్తరిస్తున్న విల్లా ప్రాజెక్టులు**

విల్లా కల్చర్ నగరం నలువైపులా విస్తరిస్తోంది. పశ్చిమ హైదరాబాద్‌లోని బాచుపల్లి, బీరంగూడ, బౌరంపేట, వెలిమల, నల్లగండ్ల ప్రాంతాలు ఐటీ ఉద్యోగుల ఫేవరెట్లలో ముందున్నాయి. తూర్పు ప్రాంతంలోని ఘట్కేసర్, రాంపల్లి, హయత్‌నగర్, బండ్లగూడలో అందుబాటు ధరల విల్లాలు నిర్మాణంలో ఉన్నాయి. దక్షిణ హైదరాబాద్‌వైపు విమానాశ్రయం పరిసర ప్రాంతాలు %-% అత్తాపూర్ నుంచి మహేశ్వరం దాకా %-% కొత్త ప్రాజెక్టులు వేగంగా వస్తున్నాయి. ఇక ఉత్తర హైదరాబాద్ వైపు కొంపల్లి, మేడ్చల్, దుండిగల్ చుట్టూ డూప్లెక్స్ హౌసింగ్ ప్రాజెక్టులు ప్రధాన ఆకర్షణగా ఉన్నాయి.

పదేళ్ల క్రితం విల్లా అనేది ధనికులకు మాత్రమే చేరువగా ఉన్న భావన. కానీ ఇప్పటి ఆర్థిక స్థితులు, వృ ద్ధిరేట్లు, ఐటీ వేతనాలు, హోం లోన్ సౌకర్యాలు, ఆ భావనను మార్చేశాయి. సౌకర్యాలను ప్రాధాన్యతగా చూసే మధ్యతరగతి వర్గం కూడా ఇప్పుడు విల్లాలపై దృష్టి పెడుతోంది. పచ్చదనంతో మిళితమయ్యే ఈ కొత్త నివాస ధోరణి కొత్తదనాన్ని తెస్తోంది.

# కలెక్టరేట్ వద్ద వృద్ధ దంపతులు వంటా వార్పుతో నిరసన

## -తమ ఇంటికి వెళ్లే రోడ్డు కొందరు కబ్జా చేశారని ఆరోపణ





జగిత్యాల జిల్లా (ప్రశ్న న్యూస్)జగిత్యాల జిల్లా వెల్కటూర్ మండలం జగదేవపేటకు చెందిన కొర్రి పోచయ్య, పెద్దలక్ష్మి వృద్ధ దంపతులు తమ ఇంటికి వెళ్లే రోడ్డును కొందరు కబ్జా చేశారని తమ బాధను విన్నవించారు.గత రెండేళ్లుగా అధికారుల చుట్టూ తిరిగినా పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. హైదరాబాద్ ప్రజావాణిలో సైతం ఫిర్యాదు చేసినట్లు వృద్ధ దంపతులు తెలిపారు.సీఎం ఫోన్ చేసి చెబితేనే సమస్య పరిష్కరిస్తామని అధికారులు నిర్లక్ష్యంగా సమాధానం ఇస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.తమకు న్యాయం చేయాలని కోరుతూ జగిత్యాల జిల్లా కలెక్టరేట్ గేటు వద్ద వంటా వార్పుతో వృద్ధ దంపతుల నిరసన తెలిపారు.

## డబ్బు తీసుకొని మోసం చేసిన మహిళ అరెస్ట్



నాచారం (ప్రశ్న న్యూస్) నాచారంలో నివసించే గంట్యాడ అప్పారావు(ఆనంద్) అనే వ్యక్తికి వనస్థలిపురానికి చెందిన అనూష అనే ఆమె ఫోన్ ద్వారా పరిచయమై ఆ పరిచయంలో అతడిని నమ్మించి, అనూష ఆమెకి తెలిసిన మహేష్ అనే వ్యక్తితో కలిసి వారి అవసరాల కోసం అతడి వద్ద సుమారు 4లక్షల 50వేల రూపాయలు వివిధ సందర్భాలలో తీసుకోని, ఇవ్వకుండా అతనిని అనేక ఇబ్బందులకు గురిచేసి మోసం చేసరని ఏప్రిల్ నెలలో ఫిర్యాదు ఇవ్వగా కేసు నమోదు చేసి, ఇన్స్పెక్టర్ ధనుంజయ అధ్వర్యంలో ఎస్సై ప్రభాకర్ రెడ్డి దర్యాప్తు చేసి, అనూష అనే నేరస్తురాలిని అరెస్ట్ చేసి రిమాండ్ కి తరలించారు.

# బీఆర్‌ఎస్‌కు దూరమయ్యాక కవిత కొత్త ప్రయాణం

-నిజామాబాద్‌లో 'జాగృతి జనం బాట' కార్యక్రమం ప్రారంభం
-కుట్ర చేసి తనను పార్టీ నుంచి బయటకు పంపారని ఆరోపణ
-నా దారి నేను వెతుక్కుంటున్నానంటూ భావోద్వేగ వ్యాఖ్యలు
-అమరవీరుల కుటుంబాలకు ఇంకా న్యాయం జరగలేదని వ్యాఖ్య
-అన్ని వర్గాల ప్రజలతో మమేకమవుతానని స్పష్టీకరణ



హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత తన రాజకీయ భవిష్యత్ కార్యాచరణను ప్రకటించారు. బీఆర్ఎస్ పార్టీకి దూరమైన తర్వాత ప్రజల్లోకి వచ్చిన ఆమె, శనివారం నిజామాబాద్ కేంద్రంగా 'జాగృతి జనం బాట' కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, తనను కుట్రపూరితంగా పార్టీ నుంచి బయటకు పంపారని, ఇప్పుడు తన దారి తాను వెతుక్కుంటున్నానని సంచలన వ్యాఖ్యలు చేశారు. శనివారం నిజామాబాద్‌లో జరిగిన కార్యక్రమంలో కవిత మాట్లాడుతూ తీవ్ర భావోద్వేగానికి గురయ్యారు. "గత 20 ఏళ్లుగా కేసీఆర్ నాయకత్వంలో, బీఆర్ఎస్ పార్టీ కోసం అంకితభావంతో పనిచేశాను. 27 ఏళ్ల వయసులోనే తెలంగాణ ఉద్యమంలోకి అడుగుపెట్టాను. ఎన్నో అవమానాలు ఎదురైనా ఓపికతో భరించాను," అని గుర్తుచేసుకున్నారు. నిజామాబాద్ లో తన ఓటమి వెనుక పెద్ద కుట్ర జరిగిందని ఆరోపించిన కవిత, "ఏం జరిగిందో బీఆర్ఎస్ కార్యకర్తలు ఆలోచించాలి. జరిగిన కుట్ర గురించి పిల్లల్ని అడిగినా చెబుతారు" అని వ్యాఖ్యానించారు.

ఇకపై తన ప్రయాణం ప్రజలతోనే అని స్పష్టం చేసిన కవిత, తన భవిష్యత్ ప్రణాళికలను వివరించారు. "తెలంగాణ వచ్చి పదేళ్లు గడిచినా అమరవీరుల కుటుంబాలకు సరైన గౌరవం, న్యాయం దక్కలేదు. వారి కోసం పోరాడాల్సిన అవసరం ఉంది. ఈ 'జనం బాట'లో భాగంగా మేధావులు, విద్యార్థులు, రైతులు సహా సమాజంలోని అన్ని వర్గాల ప్రజలతో మాట్లాడతాను. అందరి భాగస్వామ్యంతో ఆత్మగౌరవంతో కూడిన అభివృద్ధి సాధించడమే నా లక్ష్యం" అని తెలిపారు. జాగృతి సంస్థ ద్వారా విద్య, ఆరోగ్యం, మహిళా సాధికారత వంటి రంగాల్లో సేవలు కొనసాగిస్తానని ఆమె ప్రకటించారు. ఈ సందర్భంగా నిజామాబాద్ ప్రజలకు కవిత ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. "నిజామాబాద్ జిల్లా నా మెట్టినిల్లు. ఎంపీగా, ఎమ్మెల్సీగా నాకు పట్టం కట్టి నా రాజకీయ జీవితానికి శ్రీకారం చుట్టిన గడ్డ ఇది. అందుకే ప్రజల కష్టసుఖాలు తెలుసుకోవడానికి ఇక్కడి నుంచే 'జాగృతి జనం బాట'ను ప్రారంభించడం సముచితంగా భావించాను. నాకు ఘన స్వాగతం పలికిన జిల్లా ప్రజలకు, యువతకు నిండు హృదయంతో ధన్యవాదాలు" అని ఆమె పేర్కొన్నారు. కవిత తాజా వ్యాఖ్యలు, కొత్త కార్యక్రమం తెలంగాణ రాజకీయాల్లో తీవ్ర చర్చనీయాంశంగా మారాయి.

Printed, Published & Owned by "Gouti Bala Sai Tilak" and Published at H.No : 8-2-293/82/10/80, Womens Co-operative Housing Society, Road No - 7, Jubilee Hills, Hyderabad - 500033, Telangana State. Printed at "Gowrish Offset Printers".H.No : 3-4-353, Barkatpura, Hyderabad-500027. Telangana State. Editor : "Vempati Vijay Kumar". "RNI No: TELTEL/2021/80267". Email : prajaprashna@gmail.com. Cell No : 9494055588